# ప్రజాభూమి


ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

సంపుటి:13 | సంచిక:179 | బుధవారం | నవంబర్ 20, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana

విలేకరులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

2

# ఏపీకి గేమ్ చేంజర్

# పోలవరం ప్రాజెక్టు

2027 లోపు పోలవరం పూర్తి

జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ పనులు

అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై స్వల్పకాలిక చర్చ

ఏపీకి అమరావతి, పోలవరం రెండు కళ్లు వంటివి

పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన సీఎం చంద్రబాబు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 2027లోగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తామనే ప్రచారంలో వాస్తవం లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. నిధుల విడుదల విష యంలో కేంద్రం కూడా సుముఖంగా ఉందని, నిపుణులు, సాంకేతిక సిబ్బంది సూచనలు, సలహాలతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. 2026 మార్చిలోపు కొత్త డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుందని తెలిపారు.

జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభమవుతుందని అన్నారు. శాసనసభలో జలవనరులపై జరిగిన చర్చలో పాల్గొన్న చంద్రబాబు, 2014 నుంచి 2019 మధ్య పోలవరం ప్రాజెక్టు కోసం చేసిన కృషిని వివరించారు. అదే సమయంలో 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ సర్కార్ చేసిన విధ్వంసాన్ని ఆధారాలతో సహా వివరించారు. రాష్ట్రానికి పోలవరం జీవనాడి, వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు. పోలవరం పూర్తయితే కరవుకు చెక్ పెట్టవచ్చని, ఏపీకి అమరావతి, పోలవరాన్ని రెండు కళ్లుగా భావించానని స్పష్టం చేశారు. పోలవరం ద్వారా నదుల అనుసంధానానికి సంకల్పించామన్న సీఎం, ప్రాజెక్టును జాతీయప్రాజెక్టుగా ప్రకటించారని అన్నారు.

మిగతా 2లో

## ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి రోడ్ల నిర్వహణ

-రూ.850 కోట్లతో రోడ్ల మరమ్మత్తులు

-ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టు

-మండల కేంద్రం దాటితే టోల్ వసూలు:-సీఎం చంద్రబాబు

గ్రామీణ రహదారుపై ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై జాతీయ రహదారుల తరహాలో గ్రామీణ రహదారుల్ని కూడా అభివృద్ధి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో రహదారుల పరిస్థితి దృష్ట్యా వీటి నిర్వహణను ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి అప్పగించాలని నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు. అయితే తొలుత దీన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ముందుగా ఈ ప్రయోగం చేయనున్నారు. విజయవంతమైతే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించబోతున్నారు. అలాగే వీటిపై టోల్ ఫీజు కూడా వసూలు చేయబోతున్నారు.

# వాటర్ గ్రిడ్ తరహాలో డంపింగ్ యార్డులు ఏర్పాటు



సచివాలయాలకు రంగులు వేసేందుకు, తొలగించేందుకు రూ.101 కోట్లు ఖర్చు చేశారు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వాటర్ గ్రిడ్ తరహాలోనే చెత్త సమస్య పరిష్కారం కోసం పది, పన్నెండు గ్రామాలకు కలిపి ఒక చెత్త డంపిగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. గ్రామాల్లో డంపింగ్ యార్డుల ఏర్పాటుపై శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు పవన్ సమాధానమిచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలను సమర్థంగా నిర్వహించేలా ఆదేశాలిచ్చినట్లు వెల్లడించారు.గ్రామాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపిన ఆయన, అవకాశం ఉన్న గ్రామాల్లో డంపింగ్ యార్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చాలా గ్రామాల్లో డంపింగ్ యార్డులకు స్థలాలు లభ్యం కావడం లేదన్న పవన్ కల్యాణ్, దీని నివారణకు మల్టీ గ్రిడ్ వాటర్ స్కీం తరహాలో మండల హెడ్ క్వార్టర్స్ లో డంపింగ్ యార్డులు పెట్టే యోచన చేస్తున్నట్లు తెలిపారు.

10-12 గ్రామాలకు కామన్‌గా డంపింగ్ యార్డు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో పూర్తి కార్యాచరణను ప్రకటిస్తామని శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ ఆధ్వర్యంలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు నిర్వహణకు 15వ ఫైనాన్స్ నుంచి నిధులు ఇచ్చినట్లు పవన్ తెలిపారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు సమర్థంగా నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు.గ్రామాలు స్వచ్ఛంగా శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని, ఈ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

2019-24 లో గ్రామ సచివాలయాలకు రంగులు వేసేందుకే 101.81 కోట్లు ఖర్చు పెట్టారని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 49.8 కోట్లు పెయింటింగ్‌లు వేసేందుకు, 52.73 కోట్లు పెయింట్లు తొలగించేందుకు ఖర్చు చేసినట్లు తెలిపారు. కేవలం పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని కార్యాలయాలకు మాత్రమే అయిన ఖర్చుని, మిగిలిన కార్యాలయాలకు అయిన ఖర్చును సంబంధిత శాఖలు తెలియజేస్తాయన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు పార్టీల రంగులను తొలగించి నిర్దేశిత రంగులను వేయడం జరిగిందన్నారు.

## మహిళల మిస్సింగ్ కేసులు ఛేదించిన పోలీసులు.. అభినందించిన పవన్ !

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మహిళలు, బాలికలు అదృశ్యంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేధికగా ట్వీట్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో సుమారుగా 30 వేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమయ్యారని... ఇంత జరిగినా గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పరిస్థితులు మారాయన్నారు. పటిష్టమైన లా అండ్ ఆర్డర్ అమలు చేస్తామని ఎన్డీఏ కూటమి ముందే చెప్పిందంటూ ట్వీట్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో 18 మంది అమ్మాయిల మిస్సింగ్ కేసును పోలీసులు ఛేదించారు అనే వార్తను పోస్ట్ చేస్తూ ఈ సందర్భంగా హోంమంత్రి అనిత నేతృత్వంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులను, హోంశాఖను పవన్ కల్యాణ్ అభినందించారు.

## చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం... ఉద్యోగాల జాతరకు రంగం సిద్ధం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో ఎస్ఐపీబీ (స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డ్)కి సంబంధించి తొలి సమావేశం జరిగింది. ఏపీలో వివిధ సంస్థల పెట్టుబడుల ప్రతిపాదనలు, ఎంవోయూలు, ఒప్పందాల పురోగతి వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. గతంలో జరిగిన వివిధ ఒప్పందాలను, వాటి ప్రస్తుత స్థితిగతులను కూడా సమీక్షించారు. ఈ సమావేశంలో రూ,85 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. 33,966 వేల ఉద్యోగాలు కల్పించే 10 పరిశ్రమలకు అనుమతుల మంజూరు, భూ కేటాయింపులకు పచ్చజెండా ఊపారు.

1. ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పన్ స్టీల్ ప్లాంట్- రూ.61,780 కోట్లు (21 వేల ఉద్యోగాలు)
2. ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్- రూ.5,001 కోట్లు (1,495 ఉద్యోగాలు)
3. కల్యాణి స్ట్రాటజీ సిస్టమ్స్ లిమిటెడ్- రూ.1,430 కోట్లు (565 ఉద్యోగాలు)

మిగతా 2లో

## అసెంబ్లీకి వచ్చిన వివేకానంద రెడ్డి కూతురు సునీత..!



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత ఈరోజు ఏపీ అసెంబ్లీకి వెళ్లారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితతో ఆమె భేటీ అయ్యారు. తన తండ్రి హత్య కేసు గురించి ఆమెతో చర్చించారు. ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి... జైలు అధికారులకు రాసిన లేఖపై రాష్ట్ర ప్రభు త్వం స్పందించాలని కోరారు. అనంతరం సీఎంఓ అధికారులను కూడా ఆమె కలిశారు. తన తండ్రి హత్య కేసులో పురోగతిపై వారితో చర్చించారు. కేసు పురోగతికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. తన తండ్రి హత్య కేసులో నిజమైన దోషులను శిక్షించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె కోరినట్టు తెలుస్తోంది.



# రైతుల కుటుంబాల్లో ఎన్నడూ లేనంత ఆనందం కనిపిస్తోంది

రాష్ట్రంలో రూ.418 కోట్ల మేర ధాన్యం కొనుగోలు చేశామన్న నాదెండ్ల

24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నామని వెల్లడి

పంట పొలాల్లో పండుగ వాతావరణం నెలకొందని వివరణ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలోని రైతుల కుటుంబాల్లో ఎన్నడూ లేనంత ఆనందం కనిపిస్తోందని, పంట పొలాల్లో పండుగ వాతావరణం నెలకొందని ఏపీ ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలో రూ.418.75 కోట్ల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. గతంలో ఎప్పుడెప్పుడా నగదు జమ పడేది అని ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలుపై పటిష్ట ప్రణాళిక అమలు చేస్తోందని పేర్కొన్నారు. ధాన్యం విక్రయించిన 24 గంటల్లో నగదు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ విధానాల పట్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని మంత్రి నాదెండ్ల తెలిపారు. ధాన్యం అమ్మిన 24 గంటల్లో నగదు అకౌంట్లోకి జమ అవడం చాలా ఆనందంగా, సంతోషంగా ఉందని రైతులు చెబుతున్నారని వెల్లడించారు. "రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ, ఏలూరు, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో మొత్తం 617 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 24,051 మంది రైతుల నుంచి 1,81,988 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పటివరకు రూ.418.75 కోట్ల ధాన్యం కొనుగోలు చేశాం. ఇందులో రూ.391.50 కోట్ల మేర చెల్లింపులు జరిపాం. 24 గంటల్లోపు రూ.281.30 కోట్లు రైతులు ఖాతాలో జమ చేశాం. మిగిలిన రైతుల ఖాతాల్లో 48 గంటల్లో రూ.10.20 కోట్ల నగదు జమ చేశాం.

మిగతా 2లో

## మంత్రుల మాటలు దారుణంగా ఉన్నాయి

మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



సభలో మంత్రుల మాటలు దారుణంగా ఉన్నాయని.. రండిచూసుకుందాం.. సిగ్గుందా అంటూ మాట్లాడుతున్నారని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. రిషికొండ భవనాలు ప్రభుత్వ భవనాలుగా కట్టాం. సీఎం, డిప్యూటీ సీఎం అందరూ చూసి వచ్చారు కదా? తత్కాలిక భవనాలకు అమరావతిలో ఫర్నిచర్‌తో కలిపి ఎస్ఎఫ్‌టీ 14 వేలు ఖర్చు చేశారన్నారు. రుషికొండలో కట్టినవన్నీ ప్రభుత్వ భవనాలు.

ఆ భవనాలన్ని బాగా కట్టారని సీఎం, డిప్యూటీ సీఎం లే చెప్పారు కదా.. అందులో ఏదైనా లోపం జరిగితే విచారించుకోండి.

అవి ప్రభుత్వ భవనాలు, వైయస్ జగన్ సొంత భవనాలు కాదు కదా అని బొత్స ప్రశ్నించారు. రుషికొండ భవనాలకు అనుమతులున్నాయని శాసన మండలిలో ఈ విషయాన్ని మంత్రి దుర్గేష్ స్వయంగా ప్రకటించారు. రుషికొండ పర్యాటక భవనాలకు సీఆర్‌జెడ్, జీవీఎంసీ అనుమతులు ఉన్నాయన్నారు.

## అయ్యన్నపాత్రుడిపై కూడా ఫిర్యాదు చేశాం.. చర్యలు తీసుకోరా?: అంబటి రాంబాబు

2



2

శ్రీ శృంగేరి శారదా పీఠానికి వైయస్ జగన్

ప్రజాభూమి

## అయ్యన్నపాత్రుడిపై కూడా ఫిర్యాదు చేశాం.. చర్యలు తీసుకోరా?: అంబటి రాంబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
వైసీపీ అధినేత జగన్, ఆయన కుటుంబసభ్యులపై టీడీపీ సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడుతున్నారని గుంటూరు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ ట్వీట్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ పై గతంలో లోకేశ్ చేసిన అనుచిత ట్వీట్లపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. లోకేశ్ ట్వీట్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. జగన్ పై గతంలో అయ్యన్నపాత్రుడు కూడా అసభ్యకర వ్యాఖ్యలు చేశారని... ఆయనపై కూడా ఫిర్యాదు చేశామని, చర్యలు తీసుకోవాలని అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడబోమని... న్యాయపరంగా పోరాడతామని చెప్పారు. కూటమి ప్రభుత్వ వైఖరిని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు.

# ఏపీకి గేమ్ చేంజర్ పోలవరం ప్రాజెక్టు

మొదటిపేజీ తరువాయి
పోలవరం నిర్మాణం ఆలస్యం అవుతుందని పట్టిసీమ ద్వారా రైతులకు నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. పట్టిసీమ ప్రాజెక్టును ఏడాదిలోపు పూర్తిచేసి, రాయలసీమకు నీళ్లిచ్చామని గుర్తు చేశారు.పోలవరం ప్రాజెక్టు జాప్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు చేపట్టామని, గత ప్రభుత్వంలోని ఇరిగేషన్ మంత్రికి డయాఫ్రమ్ వాల్ అంటే ఏంటో తెలియదని ఎద్దేవా చేశారు. 2014-19 మధ్యలో 72 శాతం పోలవరం పనులు పూర్తి చేశామని, 28 సార్లు పోలవరం ప్రాజెక్టును ప్రత్యక్షంగా సందర్శించానని గుర్తు చేశారు. 80 సార్లకుపైగా పోలవరంపై వర్చువల్‌గా సమీక్ష చేశానని, టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఇప్పటికే పోలవరం పూర్తయ్యేదని అభిప్రాయపడ్డారు. మాపై కక్షతో గతం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఆపేస్తున్నట్లు ప్రకటించిందని అన్నారు. మూర్ఖత్వం, చేతకానితనం వల్ల గత ప్రభుత్వం ప్రాజెక్టు పనులు ఆపేసిందని, 2014-19 మధ్య తాము పడిన కష్టం, వైఎస్సార్సీపీ వల్ల నాశనమైందని మండిపడ్డారు. టీడీపీ హయాంలో ఒకే రోజులో 32 వేల క్యూబిక్ మీటర్లకు పైగా కాంక్రీట్ పనులు చేశామని అన్నారు. గతంలో 414 రోజుల్లోనే పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తిచేశామని గుర్తు చేశారు.తొందరపాటు తగదని కేంద్రసంస్థ చెప్పినా గత ప్రభుత్వం వినలేదని అన్నారు. పోలవరాన్ని సరిగా పర్యవేక్షించకపోవడంతో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని, ఒక వ్యక్తి దుర్మార్గ ఆలోచనలు రాష్ట్రానికి శాపంగా మారాయని ధ్వజమెత్తారు.

గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్రానికి రూ.వేలకోట్లు నష్టం వాటిల్లిందని, కేవలం 3.08 శాతమే పోలవరం పనులు చేసిందని తెలిపారు. పోలవరం గురించి అడిగితే పర్సెంటా అర పర్సెంటా అని అవహేళన చేశారన్నారు. గత ఇరిగేషన్ మంత్రికి టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియదని ఎద్దేవా చేశారు.నీటిసంరక్షణకు అందరూ చర్యలు తీసుకుందామన్న సీఎం, సాగునీటి సంరక్షణపై సభ్యులంతా అవగాహన పెంచుకోవాలని సూచించారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా కల్చర్ వల్ల నీరు కలుషితం అవుతున్నాయని, తాగు, సాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలవరం కట్టాలనే ఆలోచన ఇప్పటిది కాదని, 1981లో ప్రాజెక్టుకు అంజయ్య పునాది వేశారని గుర్తు చేశారు. రాయలసీమలో ఎక్కడ చూసిన టీడీపీ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులే దర్శనమిస్తున్నాయని వ్యాఖ్యానించారు.

పోలవరం ప్రాజెక్టు ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు ఉంటుందని స్పష్టం చేశారు. 2014-19 మధ్యలో పోలవరంపై రూ.16,493 కోట్లు చేశామన్న సీఎం చంద్రబాబు, గత ప్రభుత్వం పోలవరంపై కేవలం రూ.4,099 కోట్లే ఖర్చు చేసిందని తెలిపారు.

పోలవరానికి రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం ఆమోదించిందని, జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభిస్తామని అన్నారు. ఉత్తరాంధ్ర సుజల-స్రవంతి కోసం స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిత్యం శ్రమించారని కొనియాడారు. సుజల-స్రవంతి ప్రాజెక్టులో గత ప్రభుత్వం తట్ట మట్టి కూడా తీయలేదని సీఎం విమర్శించారు. త్వరలో సుజల-స్రవంతి ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి రోడ్ల నిర్వహణ



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రహదారుల నిర్వహణపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రోడ్ల నిర్వహణను ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి అప్పగించే యోచన చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు అసెంబ్లీలో తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తామన్నారు. గ్రామాల్లో జాతీయ రహదారుల మాదిరి రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టిసారిస్తోందన్నారు. శాసనసభలో పోలవరం ప్రాజెక్టుపై చర్చ సందర్భంగా రహదారుల నిర్మాణంపై సీఎం చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టిసారిస్తుందన్నారు. రోడ్ల నిర్మాణానికి కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకోస్తామన్నారు. రహదారులు గుంతలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

**రూ.850 కోట్లతో రోడ్ల మరమ్మత్తులు**

సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా భారీ వాహనాలకు టోల్ విధించి, నాణ్యమైన రోడ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజాభిప్రాయం తెలుసుకుని కొత్త విధానాన్ని అమలు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల వరకు ఎలాంటి టోల్ రుసుము ఉండదని తెలిపారు. ఐదేళ్లలో రాష్ట్ర రహదారులను పూర్తి విస్మరించారన్నారు. రోడ్ల మరమ్మతులకు రూ.850 కోట్లు మంజూరు చేశామని, ప్రస్తుతం ఆ పనులు జరుగుతున్నాయన్నారు. సంక్రాంతికి రాష్ట్రానికి ఎవరైనా వస్తే మెరుగైన రహదారులు కనిపించాలనే ఉద్దేశంతో మరమ్మత్తులు వేగవంతం చేశామన్నారు. మన దగ్గర డబ్బుల్లేవని, ఆలోచనలు ఉన్నాయన్నారు. ఒక ఆలోచన దేశాన్ని, ప్రపంచాన్ని మారుస్తుందన్నారు.

**ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టు**

ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రోడ్ల నిర్వహణకు జాతీయ రహదారుల మాదిరిగా టెండర్లు పిలిచి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి అప్పగిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రామం నుంచి మండల కేంద్రానికి టోల్ ఫీజు ఉండదన్నారు. మిగిలిన చోట్ల టోల్ ఉంటుందన్నారు. భారీ వాహనాలు బస్సులు, కార్లు, లారీలకు మాత్రమే యూజర్ ఛార్జీలు ఉంటాయన్నారు. ఈ విధానానికి సభ్యులు అంగీకరిస్తే భావిస్తే ఉభయ గోదావరి జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టు అమలు చేద్దామని సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామన్నారు.

**మండల కేంద్రం దాటితే టోల్ వసూలు**

ఔట్‌సోర్సింగ్ విధానంలో రోడ్ల నిర్మాణం అంశంపై ప్రజాప్రతినిధులు ప్రజలను ఒప్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ విధానానికి ఎంతమంది ఎమ్మెల్యేలు అనుకూలంగా ఉన్నారో చెప్పాలంటే ఎక్కువ మంది సీఎం నిర్ణయాన్ని స్వాగతిస్తూ చేతులు ఎత్తారు. అయితే బలవంతంగా కొత్త విధానాన్ని అమలుచేయబోమన్నారు. కొత్త రహదారులపై టోల్ వసూలు చేస్తామని, అయితే అన్ని వాహనాలకు టోల్ ఉండదని స్పష్టం చేశారు. కేవలం కార్లు, లారీలు, బస్సుల వంటి భారీ వాహనాలకు టోల్ వసూలు చేస్తారన్నారు. ఆటో, బైక్, ట్రాక్టర్లకు ఎలాంటి టోల్ ఉండదన్నారు. గ్రామం నుంచి మండల కేంద్రం వరకు టోల్ ఉండదని, మండల కేంద్రం దాటిన తర్వాత మాత్రమే టోల్ వసూలు చేస్తారన్నారు. ఇది కేవలం ప్రతిపాదన మాత్రమేనన్నారు. దీనిపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నాణ్యమైన రోడ్లు నిర్మిస్తే గ్రామీణ ప్రాంతాల స్థితిగతులు మారతాయన్నారు. గ్రామాల అభివృద్ధిలో ఇదొక భాగమన్నారు. ప్రజలను ఒప్పించిన తర్వాత మాత్రమే కొత్త విధానంలో రోడ్ల నిర్మాణం జరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.

# విలేకరులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

### -గత ప్రభుత్వం విధ్వంశాలు సృష్టించడమే తప్ప అభివృద్ధి శూన్యం
### -సమాచార శాఖ మంత్రి పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి, జంగారెడ్డిగూడెం
గత ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంశాలు సృష్టించిడమే తప్ప పాలన గాడిదబిందని దానివల్ల నేటి ప్రభుత్వం అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటూ ముందుకు వెళుతుందని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెంలో వేసి ఉన్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైఎస్ఆర్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవితకాలం నేనే అధ్యక్షుడిగా ఉండాలంటూ కలలు కంటున్న జగన్ కి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని నూతన బడ్జెట్ ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకపోతున్నారన్నారు. ప్రతిపక్షం కూడా లేని పార్టీ నాయకులు ఏదేదో మాట్లాడుతూ కాలం గడుపుతున్నారని అన్నారు.తల్లికి చెల్లికి రాష్ట్రానికి అన్యాయం చేసిన జగన్ ఈరోజు ఎక్కడ ఉన్నాడో కూడా తెలియని పరిస్థితి నెలకొని ఉంది అని అన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు త్వరగా పూర్తి చేస్తామన్నారు. అలాగే వైసిపి నాయకులు మాట్లాడే మాటలు వారు రాసే రాతలు చూస్తుంటే చూడడానికి కూడా సిగ్గు వేసే పరిస్థితి వచ్చిందని అన్నారు. త్వరలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసం సృష్టించిందని అయినా ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు.

# శ్రీ శృంగేరి శారదా పీఠానికి వైయస్ జగన్



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం సాయంత్రం విజయవాడ శ్రీ శృంగేరి శారదా పీఠాన్ని దర్శించుకున్నారు. సత్యనారాయణపురం లోని శ్రీ శృంగేరి శారదా పీఠాన్ని సందర్శించి..,శ్రీ విధుశేఖర భారతి మహా స్వామీజీని కలిశారు. వైయస్ జగన్‌కు శ్రీ విధుశేఖర భారతి మహా స్వామీజీ ఆశీస్సులు అందించారు.వైఎస్ జగన్‌తో పాటు.. మల్లాది విష్ణు,వెల్లంపల్లి శ్రీనివాస్, దేవినేని అవినాష్, వైఎస్సార్‌సీపీ కార్పోరేటర్లు శ్రీ శృంగేరీ శారదా పీఠాన్ని సందర్శించారు.

## రైతుల కుటుంబాల్లో ఎన్నడూ లేనంత ఆనందం కనిపిస్తోంది

మొదటిపేజీ తరువాయి
ధాన్యాన్ని ఎప్పుడు ఎక్కడ అమ్ముకోవాలో రైతులే నిర్ణయించుకునేలా కూటమి ప్రభుత్వం వాట్సాప్ చాట్‌బోర్డ్‌ని ప్రవేశపెట్టింది. రైతులు కొనుగోలు కేంద్రాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా మొబైల్ ఫోన్ ద్వారా ప్రత్యేక వాయిస్ సేవలందిస్తున్నాం. గోతాల సరఫరా నుంచి రవాణా వరకు అన్ని విధానాలను మా ప్రభుత్వం సులభతరం చేసింది" అని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు.

## మహిళల మిస్సింగ్ కేసులు ఛేదించిన పోలీసులు.. అభినందించిన పవన్ !

మొదటిపేజీ తరువాయి
మహిళల భద్రత, హక్కుల పరిరక్షణకు గానూ పోలీసులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి గ్రామాలు, పట్టణాలు, నగరాలను సురక్షితంగా, మరింత భద్రంగా మార్చడంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.


## ఉద్యోగాల జాతరకు రంగం సిద్ధం

మొదటిపేజీ తరువాయి
4. టాఫే ఫారేషియా ఇండియా లిమిటెడ్- రూ.76 కోట్లు (250 ఉద్యోగాలు)
5. ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ లిమిటెడ్- రూ.3,798 కోట్లు (200 ఉద్యోగాలు
6. ఆజాద్ ఇండియా మొబిలిటీ లిమిటెడ్- రూ.1,046 కోట్లు ( 2,381 ఉద్యోగాలు)
7. డల్లాస్ టెక్నాలజీ సెంటర్ ఎల్ఎల్ పీ- రూ.50 కోట్లు (2 వేల ఉద్యోగాలు)
8. ఆస్త్రా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్- రూ.8,240 కోట్లు (4 వేల ఉద్యోగాలు)
9. గ్రీన్ కో సోలార్ ఐఆర్ఈపీ లిమిటెడ్- రూ.2 వేల కోట్లు (1,725 ఉద్యోగాలు)
10. ఎకోరెన్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ రూ.1,662 కోట్లు (350 ఉద్యోగాలు)

ఆయా సంస్థలు ఇచ్చే ఉద్యోగాల సంఖ్యను బట్టి ప్రోత్సాహకాలు ఇవ్వాలని నేటి ఎస్ఐపీబీ సమావేశంలో నిర్ణయించారు. ఇటీవల ప్రకటించిన నూతన పారిశ్రామిక విధానానికి అనుగుణంగా ప్రోత్సాహకాలు ఉండనున్నాయి. ఎస్ఐపీబీ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాను ఓడీఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలి

### నేటి నుంచి డిసెంబర్ 10 వరకు జిల్లా వ్యాప్తంగా "మన మరుగుదొడ్డి- మన గౌరవం" నినాదంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేయాలి
### వందశాతం వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్లను ఉపయోగించేలా ప్రోత్సహించాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము
జిల్లాను ఓడీఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వీ. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణ నీటిపారుదల శాఖ, పంచాయతి శాఖల ఆధ్వర్యంలో... "ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం" కార్యక్రమం సందర్భంగా జిల్లా నీరు, పారిశుద్ధ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యం, పరిశుభ్రత అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఇందులో భాగంగా నేటి (19/11/2024) నుండి డిసెంబర్ 10 వరకు.."మన మరుగుదొడ్డి- మన గౌరవం నినాదంతో... "మరుగుదొడ్డి వాడుదాం ఆత్మగౌరవాన్ని కాపాడు కుందాం" అని జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ, పంచాయతీ వారీగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మరుగుదొడ్ల మరమ్మత్తుల కార్యాచరణను నిర్వహించడం, వ్యక్తిగత మరియు కమ్యూనిటీ మరుగుదొడ్లను సుందరీకరించడం, అలాగే పారిశుధ్య వీరులను గుర్తించి సన్మానించడం, తదితర కార్యక్రమాలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తూ నిధులు విడుదల చేయడంతో పాటు ప్రజలందరూ మరుగుదొడ్లను ఉపయోగించుకునేలా అందరినీ భాగస్వాములు చేయడమైనది. మరుగుదొడ్ల వాడకంలో నీటి లభ్యత ముఖ్యం. ప్రతి మరుగుదొడ్డికి నీటి సరఫరా ఉండేలా అధికారులు కృషి చేయాలి. వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వారందరికీ వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలి. జిల్లాలో ఇంకను వ్యక్తిగత లేదా సామూహిక మరుగుదొడ్లు వాడని వర్గాలు, ప్రాంతాలపై దృష్టి పెట్టి.. మరుగుదొడ్ల ప్రాముఖ్యతపై అవగాహన పెంచి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు ఉప యోగించేలా కృషి చేయాలన్నారు. మన మరుగుదొడ్డి-మన గౌరవం(హమారా శౌచాలయ్ - హమారా సమ్మాన్ ) కార్యక్రమం ద్వారా గ్రామాల్లో బహిరంగ మల విసర్జన లేకుండా చేయాలని, విద్యార్థులకు ఈ అంశంపై అవగాహన కల్పిస్తే తద్వారా వారి తల్లిదండ్రులు కూడా మరుగుదొడ్ల వాడకం పై అవగాహన పెంచుకుంటారని, అలాగే ఐసిడిఎస్, వైద్యశాఖ, డిఆర్డిఏ, డ్వామా, డిఇఓ అధికారులు వారి పరిధిలో మరుగుదొడ్ల వాడకంపై విస్తృత అవగాహన కల్పించాలని, అలాగే అధికారులకు గ్రామ, మండల, జిల్లా స్థాయి కార్యాలయాలలోని మరుగుదొడ్ల రిపేరు చేసుకొని, నీటి సరఫరా ఉండేటట్లు చూసి, శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, మరుగుదొడ్లకు సంబంధించి మండల పరిధిలోని గుర్తించిన ప్రదేశాల నివేదికలు తయారు చేసుకోవాలని, జల్ జీవన్ మిషన్ కు సంబంధించి బడ్జెట్ కేటాయించడం వెంటనే పనులను ప్రారంభించాలని, అంగన్వాడి కేంద్రాలలో అనుమతి పొందిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్,డీపీఓ నాగరాజు, డియంహెచ్ఓ ఈ.బి.దేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డీఈవో ప్రసాద్ బాబు, డిఐపిఆర్ఓ గురు స్వామి శెట్టి, డిఆర్డిఏ,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా అప్రమత్తంగా ఉండండి



జిల్లా ఎస్పీ పి.జగదీష్

ప్రజాభూమి, అనంతపురము
ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో సెల్ ఫోన్ వినియోగించే ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు, ఉద్యోగులు, ఉన్నత హోదాలలో ఉన్న వారు సైతం సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుతున్నారన్నారు. కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు, లక్షలు పెట్టుబడి పెడితే కోట్లు ఇస్తామని నమ్మబలకడం, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్... ఇలా ఎన్నో రకాల మోసాలకు సైబర్ నేరగాళ్లు ఒడిగడతారని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల గురించి యువత కుటుంబంలోని వారికి, ఇతరులకు అవగా హన కల్పించాలన్నారు. బ్యాంకు ఖాతాల కు స్ట్రాంగ్ పాస్ వర్డ్ లను సెట్ చేసుకోని సైబ ర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉం డాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే సంఘటన జరిగిన వెంటనే బాధితులు 1930 నెంబర్ కి డయల్ చేసి సమాచారం అందించడం లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలన్నారు. గడచిన 24 గంటలలో హెల్మెట్, సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 482 కేసులు నమోదు చేశారు. రూ. 1,29,175 ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 70 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 13 కేసులు నమోదు చేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 103 మందిని తనిఖీలు చేసి ఒకరిని పోలీసు స్టేషన్లకు తరలించారు. రాత్రి వేళ ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 179 ఏటిఎం సెంటర్లను తనిఖీ చేశారు.

## ఉప్పలపాడు లో 108 కిలోల విభూదితో విభూదాభిషేకం

ప్రజా భూమి గండేపల్లి .




గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం 108 కిలోల విభూదితో విభూదాభిషేకం జరిపించారు. ఈ విభూదాభిషేకం ఆలయ పురోహితులు చంద్రమౌళి సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు శర్మ మాట్లాడుతూ ఆరుద్ర నక్షత్రం నాడు శివునికి విబూదాభిషేకం, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఇతర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి సన్నిధిలో పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## తప్పుడు పోస్టు పెట్టిన 17 మందిపై కేసు నమోదు

ప్రజాభూమి తుని



సోషల్ మీడియాలో ప్రభుత్వ పెద్దలను అవమానించే విధంగా పోస్టులు పెట్టిన వారిపై కేసు నమోదు చేసినట్లు తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు, పట్టణ సీఐ గీతా రామకృష్ణ తెలిపారు. తుని నియోజకవర్గంలో 17 మందిపై కేసు నమోదు చేసి మంగళవారం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ప్రభుత్వాలలో అవమానించే పోస్టులు పెట్టిన, షేర్ చేసిన, లైక్ చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ తెలిపారు.

## నీలిమ కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలం సూరంపాలెం లో గల ఆదిత్య యూనివర్సిటీ నందు ఫ్రెష్ మన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న తెలుగు నీలిమ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వవిద్యాలయం కాకినాడ నుండి డాక్టరేట్ పొందినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ఈ ఎల్ ఎఫ్ యూనివర్సిటీ ఈఎల్ టి విభాగం ప్రొఫెసర్ డా జి సువర్ణ లక్ష్మి నేతృత్వంలో ఫోస్టరింగ్ లాంగ్వేజ్ లెర్నింగ్ ఇన్ ఈ ఎస్ పి లెర్నింగ్ ఆన్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ అనే అంశంపై ఆమె సమర్పించిన థిసిస్ కు ఈ డాక్టరేట్ పొందారు అని తెలిపారు. 2009 లో ఆదిత్య విద్యాసంస్థలలో ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా చేరిన నీలిమ ఉపాధ్యాయిని గా 23 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం తో విద్యార్థులను తీర్చిదిద్దుతూ కళాశాల సాంస్కృతిక విభాగం కన్వీనర్ గా ఎన్నో జాతీయ అంతర్జాతీయ కార్యక్రమాలకు యాంకర్ గా గాయనిగా బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన నీలిమ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందిన సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల సిబ్బంది డాక్టర్ డాక్టర్ తెలుగు నీలిమ ని అభినందించారు.

## దుర్గాడలో ఘనంగా ముగిసిన సప్తాహ మహోత్సవాలు

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో... శ్రీ పంచాయతన సమేత ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో 26వ సప్తాహ మహా యజ్ఞం వైభవంగా ముగిసింది. అనంతరం ఆలయ సేవా సభ్యులు 1100 కేజీల వండిన అన్నంతో మహా నివేదన చేసి అన్న సమారాధన ప్రారంభం చేశారు. మంగళవారం సంకటహర చతుర్థి, పున్నమి నాగుల చవితి, ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు , దత్తు సోదరులు స్వామివారికి భక్తులు సమర్పించిన రజత ఆభరణాలతో అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## సూరంపాలెంలో పొలం పిలుస్తుంది

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలం యర్రంపాలెం మరియు సూరంపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ-2024-25 గాను వరి నాట్లు నవంబర్ 25 నాటికి పూర్తి చేసుకోవాలని అని రబీ-24-25 పంట బీమా ప్రతి రైతు చేయించుకోవాలని దీనికి గాను వరి- రూ. 630/- అపరాలు -రూ. 300/- జీడిమామిడి -రూ. 1500/- ఎకరానికి ప్రీమియం అని తెలిపారు. అలనంతరం రబీ-24-25 గాను సబ్సిడి పై శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏఈవో చంద్రమౌళి,వివిఏ సుమిత్ర, విహెఏ సాయిఖమకిరణ్ రైతులు పాల్గొన్నారు

## జగ్గంపేటలో దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట లో స్థానిక మంచినీటి చెరువు వద్ద ఉన్న దుర్గమ్మ తల్లి గుడి దగ్గర నిర్వహించిన కార్తీక మాసం 1001కేజీ విభూది పండు మహోత్సవం కార్యక్రమానికి రాపేటి చిట్టిబాబు, సుంకర వెంకటస్వామి నాయుడు, సత్తి సదావీరారెడ్డి గారి ఆహ్వానం మేరకు హాజరైన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ గారికి వేద పండితులు ఆశీర్వచనాలు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల అధ్యక్షులు మరిసే రామకృష్ణ, జగ్గంపేట మండల ఐటి కోఆర్డినేటర్ సూరపురెడ్డి నరేష్, రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు, పాలెం బాబీ,గంధం శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు

## అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్న సమారాధన

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామం జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి యున్న అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం గ్రామానికి చెందిన భక్తులు గుడుపు వెంకటేశ్వరరావు వరలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ముందుగా స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వల్లభ శెట్టి రాఘవులు,జాజిమొగ్గల సత్తిబాబు, కంచర్ల వెంకటేశులు, అక్కిరెడ్డి సత్తిబాబు, దార్లంక శ్రీను, తెమ్మనబోయిన జై రాజ్, పిల్లా సత్తిబాబు, వల్లభ శెట్టి చక్రి, చిన్న, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం ఆలయ భూములు భారీగా గోల్మాల్

ప్రజా భూమి ప్రతినిధి సింహాచలం

సింహాచలం ఆలయ భూముల భారీ గోల్మాల్ లో సింహాచలం అప్పుడే ఆలయ ఈవో ప్రస్తుతం అన్నవరం పుణ్యక్షత్రియుగా పనిచేస్తున్న రామచంద్ర మోహన్ ఈనెల 22వ తేదీ విశాఖ రీజినల్ విజిలెన్స్ కార్యాలయంకు సదరు అధికారులు హాజరవ్వాలని దేవాదాయ శాఖ కమిషనర్ కు ఆదేశాలు వచ్చాయి. ఈవో రామచంద్ర మోహన్ దేవాదాయ శాఖ నుంచి భూములు తప్పించి అక్రమాలకు పాల్పడ్డారని అవినీతి ఆరోపణలు ఉన్నాయి.సింహాచలం ఆలయ భూములతో పాటు మానస్ ట్రస్ట్ కార్యనిర్వహణాధికారిగా పనిచేసిన రామచంద్ర మోహన్ సమయంలో పెద్ద ఎత్తున అవినీతి కి పాల్పడ్డారని చట్ట వ్యతిరేకంగా దేవాదాయ శాఖ రిజిస్టర్ లోని భూములను తప్పించి అక్రమాలు చేశారని అభియోగాలు ఆయనపై నమోదయ్యాయి. ఆలయ భూములకు సంబంధించిన రిజిస్టర్ లో ఆ భూములు వివరాలు లేకుండా తొలగించారని రామచంద్ర మోహన్ అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి.ఈ అవినీతి ఆరోపణలపై జులై 16 తేది న 2021 లో విచారణ చేసిన దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల కమిటీ

ముగ్గురు సభ్యుల కమిటీతో అవినీతి ఆరోపణలపై విచారణ చేసిన కమిటీ బృందం లో



టి చంద్రకుమార్, డి భ్రమరాంబ, ఈ .వి పుష్పవర్ధన్ వందల కోట్ల అవినీతి జరిగిందా..?అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.దేవాదాయ శాఖ సింహాచలం ఆలయ భూములతో పాటు మానస ట్రస్ట్ కు సంబంధించిన వందలాది ఎకరాల భూములు ఏ విధంగా దేవాదాయ శాఖ రిజిస్టర్ లోంచి తొలగించారని విషయాలపై విజిలెన్స్ పూర్తిస్థాయి విచారణ చేపట్టినట్టుగా సమాచారం. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు బృందం కమిటీగా ఏర్పడి సదరు అవినీతి ఆరోపణలపై 2021 లో విచారణకు సంబంధించిన అంశాలతో కూడిన వివరాలను నివేదించారు. ఈనెల 22వ తేదీ విశాఖ విజిలెన్స్ రీజినల్ కార్యాలయం వద్ద ఈ నివేదిక సమర్పించిన ముగ్గురు అధికారులు చంద్రకుమార్ , భ్రమరాంబ పుష్ప వర్ధన్ హాజరవ్వాలని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం కు విజిలెన్స్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

వందల కోట్ల అవినీతి వెలుగులోకి వస్తుందా లేక ఈ వివరాలు తూతూ మంత్రంగా పక్కన పడేస్తారా అనే విషయాలు ఇప్పుడు దేవాదాయ శాఖలో చర్చకు దారి తీసింది.

## వెంటనే అన్నవరం వాగుపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండల పరిధి అన్నవరం గ్రామం వద్ద వెదుర్ల వాగుపై తాత్కాలికంగా నిర్మించిన వంతెనను తక్షణమే మరమ్మత్తులు చేయాలని, అదేవిధంగా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, చింతూరు నుండి రేకపల్లి విఆర్ పురం వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని మంగళవారం మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్నవరం బ్రిడ్జిపై ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సిపిఎం నాయకులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ఆందోళన చేస్తున్నప్పటికీ పట్టించుకోని పాలక ప్రభుత్వాలు, అధికారులు తాత్కాలిక వంతెనను గతంలో నిర్మించడం జరిగిందనీ అన్నారు. అట్టి వంతెన నిర్మాణంలో లోపం వలన వంతెనకు ఇరువైపులా కాంక్రీట్ సైడ్ వాల్స్ ఏర్పాటు చేయకుండా, మట్టి నింపి సీసీ వేయడం వలన, గత వరదలో మొత్తం కొట్టుకు పోవడం జరిగిందనీ, దీనివలన బరువు గల వాహనాలు ఇటు అటు తిరిగే పరిస్థితి లేదని, ఇంకా కొంతకాలానికి 108 కూడా తిరిగే పరిస్థితి ఉండదని వారు తెలిపారు. ప్రస్తుతం మూడు సంవత్సరాల నుండి బస్సు తిరిగే పరిస్థితి లేదని దీనివలన చదువుల కోసం వెళ్లాల్సిన విద్యార్థులు అదేవిధంగా అనారోగ్య కారణంగా రాజమండ్రి హాస్పిటల్ కి వెళ్లాల్సిన ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు



తెలిపారు. వ్యవసాయ పనులకు సంబంధించి ఎరువుల బస్తాలు తీసుకువెళ్లాలన్నా దానితో పాటుగా రైతులు పండించిన వరి ధాన్యం మిర్చి లాంటి పంటలను మండల కేంద్రానికి తీసుకువెళ్లాలన్నా, తీవ్రమైన సమస్యను మండల రైతులు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని సుమారు 30 నుంచి 40 గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి ప్రభుత్వ కార్యాలయానికి రావాలన్నా, నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడానికి రావాలన్నా, ఇది ప్రధానమైన వంతెన అని దీనిని నిర్మించడంలో పాలక ప్రభుత్వాలు అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడం సరైనది కాదని, గత నాలుగు సంవత్సరాల నుండి నిర్మిస్తామని హామీలు ఇస్తున్నారు తప్పితే నేటికీ ఆచరణలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదని, తక్షణమే హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి, కూలడానికి సిద్ధంగా ఉన్నటువంటి తాత్కాలిక వంతెన అప్రోచ్ రోడ్డు వేయా లని, ఆర్టీసీ బస్సులు తిప్పాలని సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు డిమాండ్ చేశారు. ధర్నా నిర్వ హిస్తున్న సమయంలో పోలీస్ అధికారులు వచ్చి వీరమిం చాలని నిరసన చేస్తున్న వారిని కోరగా, అధికారులు హామీ ఇస్తేనే విరమిస్తామని పట్టు పట్టారు. దీనికి స్పందించిన స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ స్పందించి స్థానిక తాహసిల్దార్ తో మాట్లాడి ధర్నా చేస్తున్న ప్రజల వద్దకు పిలిపించారు. అక్కడకు వచ్చినటువంటి తాసిల్దార్ ధర్నా చేస్తున్న వారితో మాట్లాడుతూ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పాడై పోయి ప్రమాద భరితంగా ఉన్న మాట వాస్తవమేనని, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు ప్రజలు ఆందోళన విరమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు, మండల నాయకులు పంకు సత్తిబాబు, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, చిన్న మటపల్లి ఎంపీటీసీ పూణెం ప్రదీప్ కుమార్, పెద్ద మట్టపల్లి సర్పంచ్ వెట్టి.లక్ష్మి, నాయకులు పోడియం. శ్రీరాముర్తి, కమ్మచిచ్చు. సత్యనారాయణ, గుండిపుడి లక్ష్మణరావు, వడ్లాది.రమేష్, పులి.బొజ్జి, శ్రీరపు తాత బాబు, నాల్లారపు.ప్రకాష్ రావు, చల్ల.హాజరత్, సోడి. మల్లయ్య, సుబ్బారావు, మొగలి పువ్వు. సతీష్, శ్యామల. వెంకట రామయ్య పాల్గొన్నారు.

## ఆదిత్య లో గ్రంథాలయ వారోత్సవాలు

### - ఆకట్టుకున్న ఆర్ట్ గ్యాలరీ

ప్రజా భూమి గండేపల్లి .

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గ్రంథాలయ విభాగం ఆధ్వ ర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన క్విజ్ పోటీలు,చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గీసిన వివిధ రకాల చిత్రాలను ఉత్తమ చిత్రాలు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శన శాలను యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.విద్యార్థులు గీసిన చిత్రాలు నేటి సమాజంలో జరుగుతున్న అనుచిత సంఘటనలకు అద్దం పట్టే విధంగా ఉన్నాయన్నారు.చెట్ల పెంపకం,ప్రకృతి పరిరక్షణ,నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించే విధంగా చిత్రాలు,అబలల పై జరుగుతున్న దాడులు,విద్యార్థులు వైలెన్స్ కు దూరంగా ఉండాలని సూచించే విధంగా గీసిన చిత్రాలు,మాదకద్రవ్యాల వాడకం వల్ల



వచ్చే అనర్థాలు, ప్రకృతి వనరులను వాడుకోవాలని సూచించే విధంగా సౌర విద్యుత్తు,పవన విద్యుత్తు ల వాడకం గురించి విద్యార్థులు కళ్ళకు కట్టే విధంగా గీసిన చిత్రాలతో ఆర్ట్ గ్యాలరీ ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ, గ్రంథాలయ అధికారి కె అశోక్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజా భూమి గండేపల్లి .

గండేపల్లి మండలంలో పారిశుధ్యం మరుగుదొడ్లు డ్రైనేజీలు నిర్వహణలపై సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి విధులు సక్రమగా నిర్వహించాలని ఎంపీడీవో నాతి బుజ్జి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రపంచ టాయిలెట్స్ డే సందర్భంగా అధికారులకు,మండలంలో పారిశుధ్యం డ్రైనేజ్ మరుగుదొడ్లు నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్వహణ, డ్రైనేజీ లు నిర్వహణ,మరియు వ్యక్తి గత పారిశు ధ్యం మొదలైన అంశములపై అవగాహ సదస్సు చర్చించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ బి రాంబాబు, అసిస్టెంట్ ఇంజనీరు ఆర్ డబ్ల్యు ఎస్ అధికారి బి అప్పలరాజు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇవోపి ఆర్ & ఆర్ డి




కట్టా చంద్రశేఖర్, ఏపిఎం సన్యాసిరావు,డిఆర్డిఏ, పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, వివోఏ లు, తదితరులు పాల్గొన్నారు.గ్రామం లో ర్యాలీ నిర్వహించి పారిశు ధ్య కార్మికులు ను సన్మానించి సత్కరించారు.

## మల్లిసాల గ్రామ హైస్కూల్లో మహిళలు,బాలికల రక్షణే ధ్యేయంగా మహిళా రక్షక్ కార్యక్రమం

ప్రజా భూమి జగ్గంపేట

మహిళలు,బాలికల రక్షణే ధ్యేయంగా మహిళా రక్షక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగ్గంపేట సీఐ %=ఖ% ఆధ్వర్యంలో మహిళా రక్షక్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా రక్షక్ కార్యక్రమంలో భాగంగా డయల్ 112,100,9494933233 వాట్సాప్ నెంబర్ల అందించే పోలీస్ సేవలను వివరిస్తూ వాటిపట్ల విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల బాలికలు,విద్యార్థినీ లకు , యువతీ యువకులకు వారి స్వీయ భద్రత, మహిళా, బాలబాలికల సంరక్షణా చట్టాలు,చిన్నపిల్లలపై, మహిళలపై జరుగుతున్న నేరాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఫోక్సో చట్టాలు, మహిళా భద్రత మరియు రక్షణకు సంబంధించిన చట్టాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈవ్ టీజింగ్ ,ర్యాగింగ్ కు పాల్పడడం చట్ట వ్యతిరేకమని అటువంటిది జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆన్లైన్ మోసాలు, సైబర్ క్రైమ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ లు,ఆన్లైన్ జాబ్స్ నేరాల పట్ల క్షుణ్ణంగా వివరించారు.ఫేస్బుక్, వాట్సప్, ఇంస్టాగ్రామ్ వంటి వాటిలో ఫేక్ అకౌంట్లో వచ్చే మెసేజ్లు, లింకులకు ఏ ఒక్కరూ స్పందించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ముఖ్యంగా మీ యొక్క యువత సెల్ఫోన్లో ఆన్లైన్ గేమ్లు , బెట్టింగ్ ల జోలికి వెళ్ళరాదని సూచించారు.ఇంట్లో ఎవ్వరూ లేకుండా అందరు బయటకు/ఊర్ల కు వెళ్ళుచున్నపుడు పగలైన,రాత్రి అయినా మీ యొక్క గృహాలలో విలువైన ఆభరణాలు ,నగదు ఉంచరాదన్నారులి దొంగతనాలు



జరగకుండా అప్రమత్తంగా ఉండే విధంగా తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. బైకు, వాహనాలకు పూర్తిస్థాయిలో సెక్యూరిటీ లాకులు ఏర్పాటు చేసుకోవాలన్నారు .మైనర్ బాలురు బైక్ లను నడపవద్దని సూచించారు.మైనర్ బాల బాలికలు వాహనాలు నడిపితే చట్ట ప్రకారం తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగు తుందన్నారు .ముఖ్యంగా మీ కుటుంబ సభ్యులు ద్విచక్ర వాహనం, కారులో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని మీరు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థిని,విద్యార్థులకు ఏ విధమైన సహకారం కావాల్సిన Dial 100 లేదా జగ్గంపేట సీఐ 9440796529, ఎస్సై 9440796569 కు ఫోన్ చేసి .మహిళా రక్షక్ సహకారం, సేవలు .పొందవచ్చని తెలియజేశారు.అదేవిధంగా మీరంతా ఉదయం పాఠశాలకు వెళ్లేటప్పుడు పాఠశాల ముగిసిన తర్వాత తిరిగి మీ ఇంటికి చేరుకునే సమయంలో పూర్తిస్థాయిలో రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మల్లీ సాల గ్రామ సర్పంచ్ సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణ్, రాంబాబు, పైడిపాల సత్యనారాయణ, పైడిపాల సూరిబాబు, తొట్టిపూడి నాగేశ్వరరావు, ముక్క రాజబాబు, విద్య కమిటీ చైర్మన్ జొన్నాడ వీరబాబు, జడ్పీ హైస్కూల్ ప్రిన్సిపాల్ వై ప్రసాద్,పాఠశాల అధ్యాపక బృందం,పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు...

ప్రజాభూమి
ఏలూరు

## పోలవరం నిర్వాసితుల గురించి అసెంబ్లీలో గళం విప్పిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

### తొలగించిన బాధితుల పేర్లను లిస్టులో చేర్చాలి.
### త్వరితగతిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి.

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని తమ భూమిని మరియు ఇళ్లను వదిలి బయటకు వచ్చిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ప్రజలకు న్యాయం జరగాలని ఏపీ అసెంబ్లీలో పోలవరం శాసనసభ్యులు బాలరాజు గళమెత్తారు. చంద్రబాబు పాలనలో 70 శాతం ప్రాజెక్టు పనులను పూర్తి చేశారని తెలియజేశారు, గత ప్రభుత్వంలో ప్రాజెక్టుపై కనీస దృష్టి సారించలేదని తెలియజేశారు..ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో ఉన్న పలు సమస్యలపై మరియు 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి రీ సర్వే చేసి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలని ఆయన చెప్పారు.వర్షాకాలంలో గోదావరి ప్రభావం వల్ల ఇబ్బంది పడుతున్న మూడు మండలాల గ్రామాలకు (పోలవరం, వేలేరుపాడు, కుక్కునూరు) తగిన నష్టపరిహారం ఇప్పించవలసిందిగా తెలియజేశారు.పోలవరం ప్రాజెక్టు సందర్శనకు ప్రజలకు మరొకసారి అవకాశం కల్పించాలని తెలిపారు.పోలవరం నిర్వాసితులకు పూర్తిగా న్యాయం జరగాలని, అది కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశంలో ఆయన పోలవరం గోడును సభ దృష్టికి తీసుకొని వచ్చారు.

## స్వాములు భక్తి శ్రద్ధలతో పడిపూజ

### అలరించిన అయ్యప్ప భజన కార్యక్రమం

ప్రజాభూమి, కామవరపుకోట



స్థానిక వీరభద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భజన, పడిపూజ కార్యక్రమం భక్తులను అలరించింది. నాగరాజు స్వామి డప్పు, బద్రి స్వామి డోలు వాయిద్యాలతో స్వాములు గురు స్వాములు ఎంతో ఉత్సాహంగా భక్తి పారవశ్యంతో పేటతుళ్ళు ఆడారు. అయ్యప్ప స్వామి వారికి గురుస్వాముల ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో స్వాములు, భవానీలు, హనుమాన్, శివమలాధారణ చేసిన స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు. అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో స్వాములకు, భవానీలకు, గ్రామస్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కడిపి పాపారావు, వీరమల్ల మధు, నందూరి ప్రభాకర్, కానూరి సతీష్, కరివేపాకు శ్రీను, చేబోలు మహేష్, చుక్కల్ల రమేష్, మాడా మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ జయంతి వేడుకలు

ప్రజాభూమి, వేలేరుపాడు



స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107 వ జన్మదినం సందర్భంగా ఇందిరమ్మ విగ్రహం వద్ద పూల మాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి.సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి వలగానీ.సమ్మయ్య గౌడ్, ఎస్.కె షఫీ, ఎస్.కెఇబ్రహీం, కొప్పర్తి.శంకరం, మాచర్ల.బిమయ్య, వెల్పూరి. వెంకటస్వామి, కారం.నర్సయ్య,కొల్లూరి.బాపిరాజు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, వేలేరుపాడు



భూదేవిపేట గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి నందీశ్వర శర్మ ఆధ్వర్యంలో జొన్నాదుల నాగేంద్ర కుమార్ అనురాధ దంపతులు అభిషేక కార్యక్రమం, పూజలు చేశారు. కార్తీక మసం సందర్భంగా రెండు రోజుల క్రితం అయ్యప్ప స్వాములతో పడిపూజ, భజన నిర్వహించిన విధితమే. ఆలయం అభివృద్ధికి పలువురు దాతలు సహాయ సహకారాలు అందించారని వారికి ఈ సందర్భంగా ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాడిశ రాము, సిద్ధి కృష్ణవేణి, గొట్టుపర్తి ధనలక్ష్మి, చందా వరలక్ష్మి, కర్నాటి ధనలక్ష్మి, కర్నాటి సునీత, పానుగంటి గంగ, బాడిశ జ్యోతి తదితర భక్తులు పాల్గొన్నారు.

## 26వ రోజు క్లబ్ డ్రైవర్ల ఆందోళన

### పాటలు పాడుతూ నిరసన తెలియజేసిన క్లాప్ డ్రైవర్లు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



క్లాప్ వాహన డ్రైవర్లు పాట పాడుతూ తమ నిరసనను తెలియజేశారు వీరి ఆందోళన నేటికీ 26 రోజులు పూర్తవుతుంది అయినా కానీ వారి మూడు నెలలు బకాయి జీతాలు వారికి నేటికీ చెల్లించలేదు. నేటి ఆందోళన కార్యక్రమానికి సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలక వెంకటరమణ హాజరై మాట్లాడుతూ బకాయి జీతాల చెల్లింపు విషయం మున్సిపల్ అధికారులు వేగవంతం చేయాలని అన్నారు. కాకినాడ నగర కార్పొరేషన్ నుంచి జీతాల నిమిత్తం పంపించిన 30 లక్షల రూపాయలు ఎక్కడ ఆగినవో తెలుసుకొని వాటిని పరిష్కరించి జీతాలు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ లో మూడు నెలల జీతాల కోసం ఇంత పెద్ద ఉద్యమం చేసే పరిస్థితిలు అధికారులే కలగజేసారని ఇటువంటి పరిస్థితులు రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు జీతాల విషయం పరిశీలన చేస్తే ఇంతవరకు ఈ సమస్య వచ్చి ఉండేది కాదని అన్నారు. జిల్లాలో ఉన్న పీఎఫ్ అధికారులు కూడా కార్మికులకు రెగ్యులర్గా పిఎఫ్ అమౌంట్ పడుతుందా లేదా అనే పరిశీలన కూడా చేస్తున్న పరిస్థితులు కనిపించడం లేదని ఒకవేళ పరిశీలించి ఉంటే క్లాప్ డ్రైవర్లకు 9 నెలల నుంచి కాంట్రాక్టర్ పిఎఫ్ చెల్లించకపోతే కాంట్రాక్టర్ పై ఏ విధమైన చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కోరారు. జిల్లాలో అధికారులు ఈ విధంగా పనిచేస్తుంటే కార్మికుల యొక్క సమస్యలు కోకోల్లోలుగా పెరిగిపోతూ ఉంటాయని అన్నారు. తక్షణమే క్లాప్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించి వారు విధులకు వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శివ శంకర్, గంగాధర్, శివ, రాజు, సూరిబాబు, టి శ్రీను, రమణ, అప్పన్న, దుర్గ బాబు మొదలైన వారు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా, పనిచేస్తున్న పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్.

ప్రజాభూమి ,వేలేరుపాడు



ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి చేయంగా పలు కార్యక్రమాలను ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ చేపట్టినట్లు వేలేరుపాడు మండల తెలుగుదేశం అధ్యక్షులు అమరవరపు అశోక్ పేర్కొన్నారు. మంగళవారం వేలేరుపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అశోక్ మాట్లాడుతూ, ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న పార్లమెంటు సభ్యులు ముఖ్యంగా పోలవరం నియోజకవర్గం లాంటి వెనుకబడిన ప్రాంతంలో యువతకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా పోలవరం నియోజకవర్గం పరిధిలోని జీలుగుమిల్లి మండలంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు ఏర్పాటు చేయడం ద్వారా, ఈ ప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపరిచేందుకు ఎంపీ శక్తివంచ లేకుండా కృషి చేస్తున్నారనీ. ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉన్న యువతకు 3000 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించే వీలుందనీ. ప్రతిపక్షాలు చెబుతున్నట్లు అటెండర్లు వాచ్మెన్ పోస్టులు కాకుండా విద్యార్హతకు తగిన ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందనారు. 2000 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో దాదాపు 1000 కోట్ల రూపాయల పనులు, ఈ ప్రాంతంలోని వారికే ఇచ్చే అవకాశం ఉందనీ. భూములు ఇల్లు కోల్పోయే వారికి ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం న్యాయం చేయగలదన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం ద్వారా పోలవరం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందని. కొందరు కావాలని పనిగట్టుకుని ఈ ప్రాజెక్టుపై అసత్య ప్రచారం చేస్తున్నార న్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మవద్దని పోలవరం నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామనీ. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయకపోతే మనం మరో 50 ఏళ్ల పాటు అభివృద్ధిలో వెనుకబడి అవకాశం ఉంది. ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని అన్ని రాజకీయ పార్టీలతో పాటు ప్రజలు కూడా ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలానే రైతులకు మేలు జరిగే విధంగా పామాయిల్ ధరలు పెంచే విధంగా మాట్లాడటం జరిగిందని, అలానే పొగాకు అపరాలకు అధిక ధర ఉండేలాగా కేంద్ర వాణిజ్య మంత్రి తో మాట్లాడటం జరిగింది.అలానే విశాఖపట్నం నుండి హైదరాబాద్ వెళ్లే వందే భారత్ రైలును ఏలూరులో ఆగేవిధంగా కేంద్ర రైల్వే మంత్రి ని ఒప్పించి సాధించటం జరిగిందనీ. యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా కంపెనీలతో మాట్లాడి ఏలూరులో జాబ్ మేళాలు నిర్వహించి అర్హులైన సుమారు 800 మందికి నియామక పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. పోలవరం నిర్వాసితుల విషయంలో కూడా కేంద్ర మంత్రులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ ఏ ఒక్క నిర్వాసితులకు అన్యాయం జరగకుండా న్యాయం జరిగేలా చూడాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒకవైపు ఏలూరు జిల్లా అభివృద్ధి,మరోవైపు పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి కట్టం రాంబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గొంది నాగేశ్వరావు, శాఖమూరి సంజీవులు,నూపా శ్రీరాములు, కురుమళ్ళ సుధాకర్, కోటిపల్లి ముత్యాలరావు, పోసి తదితరులు పాల్గొన్నారు.

## దళారుల బారిన పడకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలి.

### తహసిల్దార్ డి వి సత్యనారాయణ.

ప్రజాభూమి, వేలేరుపాడు.



దళారులు,మధ్యవర్తులు,వ్యాపారుల బారిన పడకుండా వరి సాగు చేసిన రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని వేలేరుపాడు తహసిల్దార్ డివి. సత్యనారాయణ అన్నారు. మండలంలోని మేడేపల్లి రైతు సేవాకేంద్రం వద్ద మంగళవారం రైతులకు ధాన్యం అమ్మకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఖరీఫ్ సీజన్ 2024 -25 కు సంబంధించి రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రైతులు తమ పండించిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు అమ్ముకోవచ్చని చెప్పారు. మధ్యవర్తులు, దళారులు, రైస్ మిల్లర్ల చేతిలో నష్టపోకుండా ఈ కేంద్రాల ద్వారా రైతులు తమ పంటను విక్రయించుకోవచ్చని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ-పంట నమోదు చేసుకుని, ఈ-కేవైసీ పూర్తి చేసుకున్న రైతుల నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తారని తహసిల్దార్ చెప్పారు. రైతు భరోసా కేంద్రంలోని సాంకేతిక సిబ్బంది ధాన్యం నాణ్యత పరిశీలనకు రైతు కల్లం వద్దకే వస్తారని, సిబ్బంది సూచించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రైతులు తమ పంటను విక్రయానికి సిద్ధం చేయాలని తెలిపారు. ఉచితంగా గోనెసంచులను ఇచ్చి, లేబర్ ఖర్చులు, రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. ధాన్యం విక్రయంలో ఏ దశలోనూ రైతులు నష్టపోకుండా పూర్తి పారదర్శకతతో ప్రభుత్వం చేస్తున్న ఈ కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాధారణ రకం క్వింటాల్ ధాన్యానికి రూ. 2300, గ్రేట్ ఏ రకానికి క్వింటాల్ రూ. 2320 మద్దతు ధర గా ఉందని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి పి.సమీరజ, డీసీఎంఎస్ ఇన్చార్జి సాయిబాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఏ ఎస్ డి ఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

పజాభూమి, వి.ఆర్.పురం




స్థానిక రేఖపల్లి ఏ.ఎస్.డి.ఎస్ కార్యాలయ ఆవరణ వద్ద ఏ ఎస్ డి ఎస్ సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ చింతూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాల దినోత్సవం సందర్భంగా నాలుగు మండలాలకు చెందిన విద్యార్థినిలు పలు గిరిజన పాటలకు, దేశభక్తి పాటలకు, పలు సాంస్కృతి కార్యక్రమాలకు నృత్యాలను ప్రదర్శించారు. చిన్నారులు చేసిన నృత్యాలు వీక్షక పాఠకులందరినీ అలరించాయి. జరిగిన వాళ్ల దినోత్సవం వేడుకల్లో నాలుగు మండలాల్లోని వివిధ పాఠశాలల్లో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు, పలువురు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బందికి, ప్రశంసా పత్రాలు మెమొంటోలు, అదేవిధంగా పలువురు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు మెమొంటోలు, పలువురు అంగన్వాడీలకు మెమోంటోలు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వి. గాంధీ బాబు మాట్లాడుతూ బాలల వారోత్సవాలను సంస్థ నుండి ప్రతి సంవత్సరం వేడుకలుగా జరుపుతుందని, బాలల వికసించే పువ్వులు వారి హక్కుల ఉల్లంఘన లేదా భంగం కలుగకుండా అన్నీ ప్రభుత్వ శాఖలతో కలసి పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పుల్లయ్య మాట్లాడుతూ పిల్లల హక్కుల గురించి మరియు బాల్య వివాహం చేసుకుంటే వారి జీవితాలు ఎలా పాడవుతాయని విషయంపై పిల్లలకు తెలిపారు. అదేవిధంగా ఎటపాక సీఐ ఎన్ కన్నప్పరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో పెరుగుతున్న వేధింపులను తట్టుకొని నిలబడాలని, గుడ్ టచ్ గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శశి భూషణ్ రావు, ఎస్సై ఎం సంతోష్ కుమార్, ఎంపీపీకారం లక్ష్మి, డాక్టర్ అనిల్ కుమార్, సి.డి.ఆర్ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ మంగతాయారు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేఖపల్లి ఏఎస్ డిఎస్ వద్ద డేమో స్టాల్స్ ను సందర్శించిన ఎటపాకా సిఐ, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఒ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



స్థానిక రేఖపల్లి ఏఎస్డిఎస్ సంస్థ కార్యాలయం వద్ద, బాలల దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన, వివిధ రకాల డేమో స్టాల్స్ ను, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎటపాకా సిఐ కన్నప్ప రాజు, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఒ డాక్టర్ పుల్లయ్య తదితరులు సందర్శించారు. ఏర్పాటు చేసిన స్టాల్స్ లో ముఖ్యంగా పురుగు మందులు, రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో కూరగాయలు ఆకుకూరలు అలాగే ఆ పంటలు పండించడానికి వాడిన కషాయాలు ద్రావణాలు, అదేవిధంగా భూసారం పెంచే విత్తనాలను ఈ ప్రదర్శనలో డెమో చేసి చూపించారు. ఏ గ్రిడ్ పద్ధతి అనగా అర ఎకరం నుండి ఎకరంలో ఐదు నుండి పది రకాల కూరగాయలు ఎక్కువ మొత్తంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండిస్తారు. ఇందులో అంతర పంటలు రక్షణ పంటలు మరియు ట్రాప్ క్రాప్స్ ఉంటాయి. ఉదాహరణకు పురుగులను అరికట్టడానికి బంతి, కంది, మొక్కజొన్న, ఆముదము, సజ్జ ఈ పంటలు మధ్య మధ్యలో మరియు చుట్టూ చెలకు వేయడం వల్ల తెగులు మరియు పురుగుల నివారణ చేయవచ్చని, ఈ ప్రకృతి వ్యవసాయం నీ ఈ నాలుగు మండలాల్లో ఏ ఎస్ డి ఎస్ ఆధ్వర్యంలో గిరిజన రైతులు సాగుచేసి, అధిక లాభాలను పొందుతున్నారని ముఖ్య అతిథులకు వివరించారు. అలాగే వీఆర్ పురం ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాల్స్ తక్కువ ఖర్చుతో మంచి పోషకాలు కలిగిన వంటకాలను ప్రదర్శించారు. రాగి, జొన్నలు, సజ్జలు, మినుములు, పెసలు తదితర చిరుధాన్యాలతో తయారుచేసిన లడ్డూలు, బిస్కెట్లు అలాగే ఆకుకూరలు తదితర వాటిని అంగన్వాడీలు ప్రదర్శించిన ఈ స్టాల్స్ ను వారు సందర్శించారు. అదేవిధంగా ఈ ప్రదేశంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డి ఎస్ సంస్థ అధినేత వి గాంధీబాబు స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధమైన సాగుతో నికర లాభం సాధ్యం

### - మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు



ప్రజాభూమి,బుట్టాయగూడెం.

ప్రణాళికాబద్ధమైన సాగుతో నికర లాభాలను పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు అన్నారు. మండలంలోని చీమల వారి గూడెం,పులిరాముడుగూడెంలలో మంగళవారం వ్యవ సాయ మరియు అనుబంధ శాఖల విస్తరణ కార్యక్రమం పొలం పిలు స్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలరావు మాట్లాడుతూ వ్యవసాయాన్ని కూడా వ్యాపారం లాగా ప్రణాళిక బద్ధంగా చేయడం ద్వారానే నికర ఆదాయం పొందవచ్చు అన్నారు. వ్యవసాయంలో కొత్త పద్ధతులు అవలంబిస్తూ, సేంద్రియ వ్యర్థ పదార్థాలు వినియోగిస్తూ, వ్యవసాయం చేయుట ద్వారా ఖర్చును తగ్గించుకోవచ్చని, తద్వారా నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులు వినియోగం తగ్గించాలని, లేనియెడల భూమి కాలుష్యం, వాతావరణ కాలుష్యం,నీటి కాలుష్యం పెరుగుతుందని వాటి దుష్ప్రభావాలు మానవాళిపై అధిక ప్రభావం చూపి, ఆరోగ్యాలు క్షీణిస్తాయని తెలిపారు. అనంతరం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సిబ్బందితో కలిసి సేంద్రీయ పద్ధతిలో సాగుచేసిన వరి పొలాలను పరిశీలించి రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి సేద్య సిబ్బంది, గ్రామ రైతులు హాజరైనారు.

## డిసెంబర్ మొదటి తేదీన బాలల కథారచరా పోటీలు

**బాల మందిర్ గోదావరి బాలోత్సవం సంయుక్తం ఆధ్వర్యంలో**
**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి బాలల కథా రచన పోటీలు**
**డిసెంబర్ 1 వతేదీన బాలల కథా రచన పోటీలు**




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

బాల మందిరం, (మాధవ పట్నం),గోదావరి బాలోత్సవం (రాజమహేం ద్రవరం )సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థాయి బాలల కథా రచన పోటీలు డిసెంబర్ ఒకటవ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కాకినాడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో బాలోత్సవం వ్యవస్థాపక అధ్యక్షులు అంగర గోపాలకృష్ణ (కృష్ణ శ్రీ), గోదావరి బాలోత్సవం బాధ్యులు ఎం.మల్లికార్జునరావు, కాకినాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి శ్రీ శోభన్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు పోటీలకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 4 వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చునని నిర్వాహకులు తెలిపారు.ఈ నెల 25 వ తేదీ లోగా 99631 63136 లేదా 94922 49377 నెంబర్ ల కు ఫోన్ చేసి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు.

విద్యార్థులు రాసిన కథలలో 80 కథలు ఎంపిక చేసి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాలల కథా సంపుటి -2025 పేరుతో పుస్తక రూపంలో ముద్రించనున్నట్లు వారు తెలిపారు.2025 జనవరిలో ఈ కథలో పుస్తకం ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు.డిసెంబర్ 1 వ తేదీన ఎస్.కె.వి.టి.ఇంగ్లీష్ మీడియం స్కూల్, నందం గని రాజు జంక్షన్, టిటిడి కళ్యాణ మంటపం రాజమహేంద్రవరం లో మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు,పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను ప్రోత్సహించి,ఈ పోటీలో పాల్గొనేందుకు సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో డిసెంబర్ 4న జరుగు సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలోప్రజా హక్కుల సభను విజయవంతం చేయాలి

## బైక్ ర్యాలీ నిర్వహించిన లిబరేషన్ కార్యకర్తలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



విజయవాడ జింఖానా గ్రౌండ్ లో డిసెంబర్ 4న సీపీఐ,(ఎం.ఎల్.) లిబరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 'ప్రజా హక్కుల సభ'ను విజయవంతం చేయాలని కోరుతూ లిబరేషన్ కార్యకర్తలు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీ మండలంలోని భద్రవరం, లింగంపర్తి, ఏలేశ్వరం, ఎర్రవరం, పెద్దనాపల్లి మీదుగా కొనసాగింది. ఆయా గ్రామాల్లో జరిగిన బహిరంగ సభల్లో లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు బుగత బంగార్రాజు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాన్ని విమర్శిస్తూ అందలం ఎక్కిన కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతాను మూటకట్టుకుందని విమర్శించారు. సూపర్ 6 పేరుతో జనాకర్షక పథకాలను వాగ్దానం చేసిన టీడీపీ, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందని దుయ్యబట్టారు. కార్పొరేట్ బాసుల నమ్మిన బంటు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. పేద మధ్య తరగతి ప్రజలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, మహిళలు, యువత అనుభవిస్తున్న వాస్తవ సమస్యలపై ఆరు డిమాండ్లు లేవనెత్తి పీపుల్స్ సిక్స్ పేరుతో లిబరేషన్ ఉద్యమం చేపట్టిందని అన్నారు. ఈఉద్యమంలో భాగంగా చేపట్టనున్న ప్రజా హక్కుల సభను విజయవంతం చేయాలని బుగత బంగార్రాజు కోరారు. ఈర్యాలీలో లిబరేషన్ పొలిట్ బ్యూరో సబ్యులు వి శంఖర్, జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు మానుకోండ లచ్చబాబు, ఏఐసీసీటీ యూ రాష్ట్ర కార్యదర్శి గొడుగు సత్యనారాయణ, నీరుకొండ నాగేశ్వరరావు, నాగమణి, వి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## చిల్లంగి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన

ప్రజా భూమి, కిర్లంపూడి,



కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో పవిత్ర కార్తీక మాసంలో మూడో సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రాతఃకాలంలో సుప్రభాత సేవ,బిల్వార్చన,పుష్ప సేవ,ఉదయం 9 గంటలకు 21 ద్రవ్యాలతో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిపిన అనంతరం స్వామివారికి అన్నంతో అభిషేకించి ఆ అన్నాన్ని వచ్చిన భక్తులందరికీ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమంలో వితరణ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమానికి చిల్లంగితో పాటు పరిసర గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.సాయంత్రం దీపోత్సవం,ఆకాశ దీప పూజ,పంచ హారతి మొదలు ఓ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# రైతులకు అండగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఏర్పాటు చేశాం

## మండల వ్యవసాయ శాఖ అధికారిని బి జ్యోతి





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఖరీఫ్ సీజన్ 2024 – 25కనీస మద్దతు ధర 100 కేజీలకు సాధారణ రకం 2,300 రూపాయలు గ్రేడ్ 'ఏ ' రకం 2,320 రూపాయలు 75 కేజీలకు సాధారణ రకం 1,725 రూపాయలు గ్రేడ్ 'ఏ ' రకం 1,740 రూపాయలు నాణ్యతా ప్రమాణాలు అనుసరించి ధాన్యం కొనుగోలు చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా తేమ శాతం 17 లోపు ఉండేలా ఆరబెట్టుకోవాలని తెలిపారు. ఏలేశ్వరం పరిధిలో సి. రాయవరం, ఎర్రవరం క్లస్టర్, సిరిపురం, భద్రవరం, పేరవరం, లింగంపర్తి–1,2, మర్రివీడు క్లస్టర్ ల నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయి. రైతులు తమ ధాన్యాన్ని రవాణా చేసుకోవడానికి జి పి ఎస్ అమర్చిన వాహనాలను వినియోగించుకోవాలి. జి పి ఎస్ అమర్చిన వాహనాల జాబితా సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రం నందు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. దళారులు మరియు మధ్యవర్తులకు కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని అమ్ముకోమని తెలపడం జరిగింది.
ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొవాలి అని ఏలేశ్వరం మండల వ్యవసాయ అధికారిని బి జ్యోతి తెలిపారు.

# పిండి నల్లి నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

## ప్రిన్సిపల్ సైంటిస్ట్ సుధారాణి

ప్రజాభూమి, గొల్లప్రోలు



ప్రతి పంట పై ఆశించిన పిండి నివారణకు రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ప్రిన్సిపల్ సైంటిస్ట్ సుధారాణి సూచించారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్తి పంటకి సంబంధించిన శాస్త్రవేత్తలు ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఎమ్ సుధారాణి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త శర్మ , పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి తగు సూచనలు చేశారు.దుర్గాడ గ్రామంలో వేసిన పత్తి పంటకు పిండి నల్లి ఆశించడం జరిగిందన్నారు. దీని నివారణకు ఎసిఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటిలో గాని, ట్రోఫీకోనజోల్ మూడు మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటిలో కలిపి ఎకరాకు 200 మీటర్లు మందు ద్రావణాన్ని సర్ఫ్ గాని టీ పాలు గాని స్ప్రేయర్ కి 50 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు.ప్రత్తి పంట నుండి తీసిన ప్రత్తి రైతుల నుండి దుకాణదారులు 50 నుండి 55 రూపాయలు కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనిపై వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వారు పిఠాపురం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ప్రత్తి కొనుగోలు కేంద్రం నందు 71 రూపాయి నుండి 75 రూపాయల దాకా కొనుగోలు చేయవచ్చునని దీనిపై రైతులు అవగాహన పెంచుకోవాలని వారు వివరించినారు.పెద్దాపురం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త శర్మ మినుములు, నువ్వు పంటపై చేయవలసిన సస్యరక్షణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారుఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి కేవీవీ సత్యనారాయణ, రైతు సేవ కేంద్రం సిబ్బంది కే . పద్మిని, ఎస్ .దుర్గా దేవి, పలువురు రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆత్మ గౌరవ సూచికఆరోగ్య జీవన దీపిక అయిన మరుగుదొడ్డిని జిల్లాలో ప్రతి కుటుంబం నిర్మించుకుని వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఆత్మ గౌరవ సూచికఆరోగ్య జీవన దీపిక అయిన మరుగుదొడ్డిని జిల్లాలో ప్రతి కుటుంబం నిర్మించుకుని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారుమంగళవారం వరల్డ్ టాయిలెట్ డే పురస్కరించి కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం, డిస్ట్రిక్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ (డిడబ్ల్యూఎస్ఎమ్) కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగాయి. కార్యక్రమంలో తొలుత వ్యక్తిగత పరిశుభ్రత, టాయిలెట్ వినియోగం పై జిల్లా వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ ప్రచురించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే వరల్డ్ టాయిలెట్ డే పురస్కరించి మంచి పారిశుద్య సేవలు అందిస్తున్న క్లాప్ మిత్రలను జిల్లా కలెక్టర్ సత్కరించి, జిల్లాలో టాయిలెట్ లు లేని కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ కమిటీ సమావేశంలో జలజీవన్ మిషన్ క్రింద జిల్లాలో ఇప్పటి వరకూ ఇంటింటి కుళాయిల కల్పన ప్రగతి, మార్చి మాసాంతానికి పూర్తి చేయవలసిన లక్ష్యాలను, స్వచ్ఛభారత్ మిషన్ (గామీణ్) క్రింద సాధించిన పురోగతి, జిల్లాలో ఇంకా నిర్మించవలసిన మరుగుదొడ్ల సంఖ్య అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన వల్ల త్రాగునీటి వనరులు కలుషితమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని, దీనిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్డి గ్రామాల్లో మహిళల ఆత్మ గౌరవాన్ని కాపడటంతో పాటు, కలుషిత నీటి వల్ల ప్రభలే అనారోగ్యాలకు అడ్డుకట్ట వేస్తుందన్నారు. ఈ మరుగు దొడ్లను ఆయా కుటుంబాలు సక్రమంగా వినియోగించు కునేలా చైతన్య పరచేందుకు గ్రామ స్థాయి వాటర్ అండ్ శానిటేషన్ కమిటీలు నిరంతరం కృషి చేయాలని కోరారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవలసిన 2,822 కుటుంబాలకు వాటిని మంజూరు చేస్తామని, ఆయా కుటుంబాలు మరుగుదొడ్లను సత్వరం నిర్మించుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల కనుగుణంగా ఈ నెల 19వ తేదీన వరల్డ్ టాయిలెట్ డే నుండి వచ్చే డిశంబరు 10వ తేదీన హ్యూమన్ రైట్స్ డే వరకూ మరుగుదొడ్ల వినియోగ ఆవశ్యకత పట్ల ప్రజా చైతన్యాన్ని పెంపొందించేందుకు మన మరుగుదొడ్డి – మన గౌరవం ( హమారా సౌచాలయ్ – హామారా సమ్మాన్) కార్యక్రమాలను జిల్లాలో ముమ్మరంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలలో నూరు శాతం మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. రానున్న నాలుగు నెలల కాలంలో మరో 48,766 కుటుంబాలకు టాప్ కనెక్షన్ల కల్పనకు చేపట్టిన లక్ష్యాన్ని ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ యం.భారతి, డ్వామా పిడి పి.వెంకటలక్ష్మి, డిపిఓ వి.రవికుమార్, డియంహెచ్ఓ జె.నరశింహనాయక్, డిఆర్డిఏ పిడి కె.శ్రీరమణి, ఐసిడిఎస్ పిడి కె.ప్రవీణ జిల్లా వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తొండంగి మండలంలో మత్స్య కారుల ఆనంద హేళ

## - యనమల దివ్య కు కృతజ్ఞతాభిషేకం

ప్రజా భూమి తుని




కోనంతా సంబర పడుతోంది. మత్స్య కారులయితే ఎగిరిగంతే స్తున్నారు.నాడు యనమల రామకృష్ణుడు.. చంద్రబాబు నాయుడిని జోడెడ్ల బండెక్కిస్తే... ఈనాడు తమ దీనావస్థను అసెంబ్లీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య తండ్రికి తగ్గ తనయురాలు అనిపించుకున్నారని మత్స్య కారులు మురిసిపోతున్నారు. 1996లో సంభవించిన పెను తుపాన్ కు కోన చిగురుటాకులా వణికిపోయింది. మత్స్య కార గ్రామాలు అతలా కుతలమైయ్యాయి.ఆనాడుస్పీకర్ హోదాలో ఉన్న యనమల రామకృష్ణుడు సీఎం చంద్రబాబును జోడెడ్ల బండె క్కించి తీర గ్రామాలజల పరళయాన్ని చూపించి మత్స్య కారులకు తోడ్పాటు అందించారని కోన గ్రామాల ప్రజలు గుర్తుకు తెచ్చుకున్నారు.ఆయన రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చు కున్న యనమల దివ్య తమ ఆర్థిక స్థితిగతులు మార్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్న తీరుకు గంగపుత్రులు జేజేలు పలుకుతున్నారు.మా మంచి కోరుకుంటున్న మా మంచి ఎమ్మెల్యే యనమల దివ్య అంటూ జాలర్లు తెగ కీర్తిస్తున్నారు.తొండంగి మండలంలోని మత్స్య కారులకు చేయూత అందించాలని అసెంబ్లీలో గళమెత్తిన యనమల దివ్య కు ధన్యవాదాలు తెలుపుతున్న మత్స్య కారులు తమ తమ గ్రామాల్లో కృతజ్ఞతా వేడుకలు జరుపుకున్నారు.ఇందులో భాగంగా మాజీ సర్పంచ్ సూరాడ రాంబాబు, మాజీ ఎంపీటీసీ బడే మంగ ఆధ్వర్యంలో ఎర్రయ్యపెటలో యనమల దివ్య చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో చవ్వాకుల దేవుడు,సూరాడ మహేశ్వర రావు,బాదిన లోవరాజు,కోడా చిన్న, చొక్కా పరమేష్ తదితరులు పాల్గొన్నారు

# అన్నవరం సత్యదేవుని 20 రోజుల హుండీ ఆదాయం లెక్కింపు..

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం నాడు 20 రోజుల హుండీ ఆదాయాన్ని నిత్య కళ్యాణమండపంలో ఈవో రామచంద్ర మోహన్, చైర్మన్ ఐ వి రోహిత్ సమక్షంలో లెక్కించారు. ఈ లెక్కింపులో బంగారం 28 గ్రాముల 500 మిల్లీగ్రాములు, సిల్వర్ 862 గ్రాములు, యూఎస్ఏ డాలర్స్ 162, కెనడా 15, ఇంగ్లాండ్ పౌండ్స్ 20, కువైట్ దినార్స్ 20, ఆస్ట్రేలియా డాలర్స్ 55, సౌదీ అరేబియా రియల్సు 10, కాయిన్స్ 6,73,200 , యావరేజ్ ఒక రోజు కలెక్షన్ ఎనిమిది లక్షల 65, వేల512 రూపాయలు మొత్తంఆదాయం కోటి 73 లక్షల 10, వేల259 రూపాయలు వచ్చిందని దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఈ లెక్కింపులో సేవకులు, దేవస్థానం సిబ్బంది, పురోహితులు, నాయి బ్రాహ్మణులు, పాల్గొన్నారు.

# కార్తీక మాస సందర్భంగా గ్రామాలలో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో మెలకవీధి రామాలయం వద్ద శ్రీరామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో శివ పూజ చేపట్టారు 108 శివ లింగాలతో. కలశ పూజ నిర్వహించారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ కలిసి పూజలో పాల్గొని పూజలు నిర్వహించారుకార్తీక మాసం ప్రారంభం రోజు నుండి తుది వరకు ప్రతిరోజు తెల్లవారుజామున అయ్యప్ప మాలదారులు శివమాలదారు స్వాములతో నగర సంకీర్తన చేపడుతున్నారు. శివ పూజ అనంతరం యర్రవరం గ్రామంలో కాశీ కావిడి తో భిక్షాటన చేయనున్నారు.కూరెళ్ల రాజా శర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

# సమాజ ప్రగతిలో మహిళల పాత్ర కీలకం

## డాక్టర్ ఎం వి ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేషగిరిరావు




ప్రజాభూమి, గొల్లప్రోలు

సమాజ ప్రగతిలో మహిళల పాత్ర కీలకమని డాక్టర్ ఎం వి ఆర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ రెడ్ల శేషగిరిరావు తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం గొల్లప్రోలు లోని మలిరెడ్డి సరస్వతి మెమోరియల్ గ్రంథాలయంలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి, మహిళా దినోత్సవం నిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో శేషగిరిరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోనూ మరింత పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మహిళలను గౌరవించవలసిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. మహిళలు కుటుంబ పరంగానే కాకుండా, సమాజపరంగా కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణాధికారి నల్లబిల్లి అపర్ణ, మెప్మా యానిమేటర్ లక్ష్మీ లను శేషగిరిరావు, ఎం వి ఆర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సభ్యులు కుర్ర నారాయణరావు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ గొల్లప్రోలు కన్వీనర్ కొశిరెడ్డి రాజా, సభ్యులు మలిరెడ్డి నారాయణరావు,కొమ్ము సత్యనారాయణ, కొశిరెడ్డి త్రిమూర్తులు, చోడపునీడి పుల్లపురాజు, కర్రి కొండలరావు, చేదులూరి సత్యనారాయణ, గొల్లప్రోలు చరితం గ్రంథ రచయిత బొజ్జా ప్రసాద్ పలువురు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతానికి కృషి చేయాలి:బిజెపి పట్టణ అధ్యక్షుడు మధు

ప్రజాభూమి, గొల్లప్రోలు

బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి బిజెపి పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు పిలుపునిచ్చారు.పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో, క్రియాశీలక సభ్యత్వ ఇన్ చార్జ్ మలిరెడి నారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, డివిఎస్ రాజు ముఖ్య అతిథిగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మధు మాట్లాడుతూబూత్ అధ్యక్షులను ఎన్నుకొని, వారి కింద సభ్యులను నియమించి, ఐదు బూత్ లు,శక్తి కేంద్ర అధ్యక్షుడు గా ఉండాలని, మండల అధ్యక్షుడుగా,బూత్ అధ్యక్షులుతో ఎన్ను కోవాలని, అతివేగంగా, 20,వార్డుల్లో,18,బూత్ లలో పార్టీ బలోపేతం పై దృష్టి సారించాలని, కోరారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ బుర్రా సీతారామాంజనేయ, కోకన్వీనర్ వాసంశెట్టి శ్రీనువాసురావు, కర్రి సత్యనారాయణ,పోసిన సత్యనారాయణ, పసుపులేటి సత్యనారాయణ, అడబాల మోహన్ రావు,చీపూరి భాస్కరరావు,వియ్యపు రాములు, మేడసానికామరాజు,గారాపాటిసత్తిబాబు, నాయకులు పాల్గొన్నారు.



# ఏలేశ్వరం మండలంలో పామాయిల్ తోటలు విస్తీర్ణం విస్తరణ పై రివ్యూ సమావేశం

## వ్యవసాయ శాఖ అధికారి బి జ్యోతి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





స్థానిక ఏలేశ్వరం మండల పరిషత్ ఆఫీస్ లో జిల్లా ఉద్యాన అధికారి ఎన్.మల్లికార్జున పామ్ ఆయిల్ తోటల విస్తీర్ణం విస్తరణ పైన రివ్యూ మీటింగ్ మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలోఏలేశ్వరం , ప్రత్తిపాడు మరియు కిర్లంపూడి మండలాల రైతు సేవా కేంద్రం ఇంచార్జ్ లను రివ్యూ చేశారు. అందరు కూడా మూడు మండలాలకు కలిపి 600 హెక్టార్లు టార్గెట్ పూర్తి చెయ్యాలి అని ఆదేశించారు. మరియు ప్రతి ఒక్క ఆయిల్ పామ్ రైతుకి ఆయిల్ పామ్ ప్రొస్తహాలు రాయితీలు వివరించి సుమారుగా 4 సంవత్సరంలకి మొక్కలకి మైంటనన్స్ మరియు అంతరపంటకి గానూ 71 వేల రూపాయలు అందిస్తున్నారు అని తెలిపారు.జీడిమామిడి క్రాప్ ఇన్సూరెన్సు రైతులతో కట్టించాలని కోరారు.జీడిమామమిడి క్రాప్ ఇన్సూరెన్సు కిఈ నెల 22 తేది ఆఖరి తేదీ అని తెలియచేసారు.రైతులకు గిట్టుబాటు ధరలు కలిపించేలా ఆన్లైన్ మార్కెట్ యాప్ రిజిస్ట్రేషన్ చేయించాలి అని చెప్పారు తదుపరి లింగంపర్తి ఆయిల్ పామ్ తోటలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో అపాయిలఫెడ్ డివిజనల్ అధికారి జగదీశ్వర్ రెడ్డి , ఉద్యాన శాఖ అధికారి ఎ.శ్రీవల్లి ఫీల్డ్ సిబ్బంది మరియు మూడు మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బంది హాజరు అయ్యారు.



## ఘనంగా మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు !

ప్రజా భూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనకాల వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు సామాజిక వర్గానికి చెందిన పలువురు పట్టణ ప్రజల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రామచంద్రపురం పట్టణం పరిసర ప్రాంతాల నుండి అతిరథ మహారథుల విచ్చేసి వెంకటేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కనకాల జన్మదిన వేడుకలకు స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, శ్రీధర్ దంపతులు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ లుహాజరై ఆయనకు పూలమాలలు వేసి బొకే లు అందించిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రామచంద్రపురం పట్నంకాపు సంఘం నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.అదేవిదంగా వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలకు స్థానిక పారిశ్రామికవేత ఆర్టోస్ కంపెనీ అధినేత అడ్డూరి జగన్నాధ వర్మ సోదరులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా తోట వారి వీధి యువత, కాపు సామాజిక వర్గీయులు కనకాలకు కనకాలను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు.పుట్టినరోజుకు వచ్చిన అతిథులందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈజన్మదిన వేడుకలు ఏర్పాట్లలో స్థానిక తోట వారి వీధి యువత ముఖ్య పాత్ర పోషించారు.

## వైభవంగా జరిగిన కనకాల పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి, రామచంద్రపురం.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనకాల వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం పట్టణ ప్రారంభం నందుగల కనకాల అతిథి గృహమునందు కనుల వైకుంఠంగా నిర్వహించారు ఈ వేడుకలకు రామచంద్ర పురం పట్టణం పరిసర ప్రాంతాల నుండి అతిరథ మహారథుల విచ్చేసి వెంకటేశ్వరరావు కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు కనకాల జన్మదిన వేడుకలకు స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి, శ్రీధర్ దంపతులు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా రామచంద్రపురం పట్నం కాపు సంఘం నాయకులు హాజరయ్యారు కనకాల వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలకు స్థానిక పారిశ్రామికవేత ఆర్టోస్ కంపెనీ అధినేతఅడ్డూరి జగన్నాధ వర్మ సోదరులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా తోట వారి వీధి యువత, కాపు సామాజిక వర్గీయులు కనకాలకు కనకాలను గజమాలతో సత్కరించి పుట్టినరోజుకు వచ్చిన అతిథులకు విందు భోజనం ఏర్పాటు చేశారు జన్మదిన వేడుకలు ఏర్పాట్లు స్థానిక తోట వారి వీధి యువత ముఖ్య పాత్ర పోషించారు

## అన్న ప్రసాదం అందించిన బుచ్చి సీతాయమ్మ వర్ధంతికి ఏర్పాట్లు : యర్రా వెంకటేశ్వరరావు

ప్రజాభూమి శంఖవరం :



వాహన సదుపాయాలు లేని రోజుల్లో నడిచి వెళ్లే బాటసారులుకు అన్న ప్రసాదం అందించిన మహాతల్లి శ్రీ రాజా వత్సవాయి బుచ్చి సీతాయమ్మ. ఈ నెల 22 తేదీన బుచ్చి సీతాయమ్మ 189వ వర్ధంతి సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కత్తిపూడి సత్రం నందు మహారాణి బుచ్చి సీతాయమ్మ సంస్మరణ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా కార్య నిర్వహణ అధికారి యర్రా వెంకటేశ్వరరావు ప్రజాభూమి తో మాట్లాడుతూ పెద్దాపురం సంస్థానం తుది పాలకులైన రాజవత్సవాయ రాయ జగపతి రాజు బహదూర్ ద్వితీయ ధర్మపత్ని బుచ్చి సీతాయమ్మ చేతుల మీదగా కత్తిపూడిలో 1828లో అన్నదాన సత్రాన్ని ప్రారంభించారని, ఆ రోజుల్లో కాలినడకన వెళ్లే బాటసారులకు భోజన,వసతి సౌకర్యాలు కల్పించాలని బృహత్తర ఆశయంతో ఈ ధర్మసత్రాన్ని బుచ్చి సీతాయమ్మ వారు నెలకొర్పారని తెలిపారు. ఏటా సీతాయమ్మ జయంతి, వర్ధంతిలు నిర్వహిస్తూ అన్నదానం, వస్త్ర దానం చేస్తున్నామని యర్రా వెంకటేశ్వర తెలిపారు.

## శుక్రవార పేటలో అంగరంగ వైభవంగా కార్తీక దీపారాధన!

ప్రజాభూమి రామచంద్రపురం.



దక్షిణ కాశీగా పేరుగాంచిన ద్రాక్షారామంలో శుక్రవార్పేట గ్రామంలో శ్రీకోదండ రామాలయం వద్ద ప్రతి సంవత్సరం నిర్వహించేలా ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా కార్తీకదీపారాధన మహోత్సవములు కార్యక్రమం నిర్వహించారు .దీపారాధన కార్యక్రమాన్ని దేశంశెట్టి రాజబాబు, మాధవరపు కాశీ విశ్వనాథం, వడగన గంగాధరం నిర్వహించగా.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొని దిపారాదన కార్యక్రమం తిలకించి శ్రీస్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సారా కట్టడికి పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలోని మల్లిశాల , కాట్రావులపల్లి గ్రామాలను జల్లెడపట్టిన జగ్గంపేట సిఐ YRKపెద్దాపురం ఎక్సైజ్ సీఐ టీములు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. మంగళవారం ఉదయం జగ్గంపేట CI YRK , పెద్దాపురం ఎక్సైజ్ సీఐ అర్జున్ రావు వారి యొక్క సిబ్బందితో విస్తృతంగా సారా తయారీ కి అనుకూలంగా ఉండే మల్లిశాల, గోవిందపురం గ్రామ శివారులో ఉన్న అటవీ ప్రాంతాలలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు... అదేవిధంగా కాట్రావులపల్లి గ్రామ శివారులో డ్రమ్ములలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారికి వినియోగించే డ్రమ్ములను ధ్వంసం చేశారు. CI YRK, Excise CI కె వి వి దుర్గా అర్జునరావు., చిట్టి బాబు , ప్రసాద్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎస్ఐ లు ,ఎక్సైజ్ స్టాఫ్ సత్యనారాయణ, సుబ్బారావు, అబ్బాయి నాయుడు మరియు జగ్గంపేట ఎస్సై రఘునాథరావు, ఏఎస్ఐ స్వామి hc రమణ, స్టాఫ్ బాబా సత్తిబాబు కరీములు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయటంలో శుభ్రత పాటించాలి

**బొమ్మూరు జెడ్పీ హై స్కూల్ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

ప్రజాభూమి, రాజమహేంద్రవరం,





ప్రభుత్వ పాఠశాలల్లో అందచేసే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయటం నిర్వహణా లో శుభ్రత పాటించడానికి ప్రాధాన్యతా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.మంగళవారం స్థానిక బొమ్మూరు జెడ్పీ హై స్కూల్ ను ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్న భోజన పథకాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి విద్యార్థులతో ముఖాముఖి సంభాషించడం జరిగింది. మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందచేస్తున్న వాటి వివరాలు తెలుసుకున్నారు. ఆరుబయట విద్యార్డులు భోజనాన్ని తీసుకొవడం పై వివరాలు తెలుసుకుని, పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్డులు భోజనాన్ని అందచెయ్యలన్నారు. కూర్చుని ఆహారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. 10 వ తరగతి విద్యార్థులకు అందచేసే బోధన సంబంధ అంశాలను ప్రస్తావించడం జరిగింది. వంట సాల, పిల్లలు ఆహారం తీసుకొనే ప్రాంతాలలో శానిటేషన్ నిర్వహణ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. వేడి వేడిగా ఆహార పదార్థాలను పిల్లలకి వడ్డించాలని తెలియ చేశారు కలెక్టరు వెంట జిల్లా పాఠశాల విద్యాధికారి కే. వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో వీర్రాజు చౌదరి ఇంటివద్ద నేత్రపర్వంగా మహాన్యాస రుద్రాభిషేకం!

**శివసంకల్పంతోనే ఈ మహత్తర కార్యక్రమం.**
**వేలాదిమందితో కార్తీక వనసమారాధన.**
**భారీగా అన్నదాన సమారాధన.**
**వేలాదిగా తరలివచ్చిన పలువురు ప్రముఖులు, భక్తులు.**

ప్రజాభూమి ,రామచంద్రపురం.





తనకు ఆరోగ్యం బాగోలేనప్పుడు కూడా మహత్తర కార్యక్రమం నెరవేరుతుందా అనే సందిగ్ధంలో ఉన్నప్పుడు సైతం కార్యక్రమాన్ని నిర్విరామంగా చేయడంతో శివ సంకల్పం ఉంటే చేయగలమనే దృడనిశ్చయంతో గత ఐదు సంవత్సరాలగా రుద్రాభిషేకం కార్యక్రమం మిత్రులందరి సహ కారంతో విజయవంతంగా చేయగలుగుతున్నానని తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత,నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,డాక్టర్ చుండ్రు వీర్రాజు చౌదరి అన్నారు. ఈమేరకు మంగళవారం కాజులూరు గొల్లపాలెంలో ఆయన ఇంటి వద్ద మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం కార్యక్రమం వేలాది మంది భక్తులు నడుమ కన్నుల పండుగ గా జరిగింది. ముందుగా కాజులూరు సెంటర్ నందు గల దుర్గమ్మ ఆలయం వద్ద నుండి వందలాదిమంది మహిళా భక్తులతో పార్వతీ పరమేశ్వరుల ప్రతిమను మేళా తాళాలతో ఊరేగింపుతో చౌదరి ఇంటికి తీసుకోచ్చారు. వీర్రాజు చౌదరి, భాగ్యలక్ష్మి దంపతులచే తొలుత గణపతి పూజ పుణ్యాహవాచనం పంచగవ్యంతో ప్రారంభించారు. తదుపరి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ,సహస్ర బిల్వార్చన,కుంకుమపూజ , తదితర కార్యక్రమాలు వేదపండితులచే అత్యంత వైభవోపేతంగా వేలాదిమంది మహిళా భక్తులు నడుమ నేత్ర పర్వంగా కొనసాగింది. ఇక్క డకు హాజరై వేలాదిమంది భక్తులకు మధ్యాహ్నం 11 గంటల నుండి బారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిం చారు .ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలే కాకుండా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సైతం అనేక మంది హాజరై ఈదైవ కార్యక్రమం తిలకించి ఆపార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు.ఈ దైవ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సతీమణి, సుభాష్ తండ్రి సత్యం, నియోజకవర్గం జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, చుండ్రు రామచంద్ర ప్రసాద్, చుండ్రు వెంకన్న రాయ్ చౌదరి, చుండ్రు రామకృష్ణ ప్రసాద్, ప్రముఖ వ్యాపారవేత్త, అయితపూడి మాజీ సర్పంచ్ కొల్లు వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి స్వామి నాయుడు, యాళ్ళకృష్ణారావు, సలాది సాయి బాబా, ఎన్డీఏ కూటమికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు, అభిమానులు యువత తదితరులు భారీస్థాయిలో తరలివచ్చారు.

## శ్రీ గౌతమి ప్రాంతీయ గ్రంధాలయము, రాజమహేంద్రవరం 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవములు,

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



మహిళా దినోత్సవం, ఇందిరా గాంధీ జయంతి సంధర్బంగా మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి మంగళవారం పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం భారత్ వికాస్ పరిషత్ వారి ఆధ్వర్యం లో "గురు వందన్ చాత్ర అభినందన్" గురువులకు సన్మానం, విద్యార్థులకు అభినందన కార్యక్రమం మరియు అల్లు రామకృష్ణ వారిచే పురాతన నాణెములు, నోట్లు, పోస్టల్ స్టాంప్ లు, ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి బీవీపి పూర్వ అధ్యక్షులు పి.వి.ఎస్. కృష్ణారావు , రాజమండ్రీ శాఖ అధ్యక్షులు బి.రత్నాంబ , రాష్ట్ర మహిళా సహ భాధ్యత డాక్టర్ బి.అనురాధ, , డాక్టర్ అరిపిరాల నారాయణ రావు , పి. రాంబాబు గ్రంధాలయ అధికారిణి జి. శ్రీదేవి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.భారత్ వికాస్ పరిషత్ వారి అధ్వర్యంలో "గురు వందన్ చాత్ర అభినందన్" కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రి మహిళా కళాశాల లెక్చరర్ – ఈ ఎమ్ ఎ పొలిటికల్ కనకదుర్గ, శ్రీ గౌతమీ స్కూల్ రాజమహేంద్రి మహిళా కళాశాల ఫిజిక్స్ టీచర్ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు ఉత్తమ విద్యార్థినిగా చిరంజీవి బి. ఉమామహేశ్వరి లకు, పురాతన నాణాలు, పోస్టల్ స్టాంప్స్, నోట్లు ప్రదర్శన ఏర్పాటు చేసి విధ్యార్థినీ విధ్యార్థులకు వాటిగురించి తెలియచేశారు . కార్యక్రమంలో భాగంగా అల్లు రామకృష్ణ వారి న త్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమలో వివిధ పాఠశాలలనుండీ విధార్థినీ, విద్యార్థులు గ్రంధాలయ సిబ్బంది పాఠకులు మహిళలు పెద్దసంఖ్య లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. గ్రంధాలయ వారోత్సవాల సంధర్భంగా వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విదార్థినీ విద్యార్థులకు బుధవారం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రంధాలయ అధికారి జి . శ్రీదేవి తెలిపారు.

## ఘనంగా భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి

**తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పీకే విశ్వేశ్వర్ రెడ్డి.**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం వై జంక్షన్ దగ్గర గల ఇందిరాగాంధీ తపోవనం దగ్గర గల భారత దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పీకే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇందిరా గాంధీ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు.ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం వై జంక్షన్ దగ్గర గల ఈ తపోవనం లో ఇందిరాగాంధీ కాంస్య విగ్రహాన్ని ప్రముఖ సిద్ధాంతి రామలింగ సిద్ధాంతి ఏర్పాటు చేయగా ఇందిరా గాంధీ తనయుడు భారతదేశం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ప్రారంభించారని చెబుతూ, అప్పట్లో ఇందిరా గాంధీ పరిపాలించే రోజులలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఇందిరమ్మ రాజ్యంగా ఉండేదని, విదేశాలతో సంబంధాలు చాలా పటిష్టంగా ఉండేవని, ఇప్పుడు మన రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ పిసిసి అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరిచి కాంగ్రెస్ శ్రేణులను సంఘటితం చేసి 2029 వ సంవత్సరంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని చూస్తున్నారని దానికి రాష్ట్రంలోని మహిళలందరూ కృషి చేయాలని దానికి అనుకూలంగా మనమందరం కలిసి షర్మిల ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ అభిమాని రాష్ట్ర ప్రజలకు తెలిపి ప్రజల్లో కాంగ్రెస్ మీద భరోసా ఏర్పడే టట్టు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ పరిపాలించారని పేదరిక నిర్మూలనకి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బ్యాంకుల జాతీయకరణం 20 సూత్రాల అమలు హరిత విప్లవం ద్వారా ఆహార నిలువలు పెంచారని ఇందిరా గాంధీ యొక్క స్ఫూర్తిని మనమందరం తీసుకొని మనమందరం ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, పిసిసి కార్యదర్శులు అబ్దుల్లా షరీఫ్, బెజవాడ రంగా, కిషోర్ కుమార్ జైన్, పట్నాల శ్రీనివాస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి, బత్తిని చంద్రరావు, ఎస్ సువర్ణ, సూర్య నాగేశ్వరరావు, జాల నటరాజ్, దయ్యాల రాజు, దెయ్యాల కృష్ణ, దెయ్యాల అబ్బులు, పి. రాంబాబు, మేడిది శ్రీను పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో నిలిచిన నేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

భారత దేశ ప్రధానిగా, అత్యంత ప్రజాధరణ కలిగిన శక్తివంతమైన మహిళా నేతగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలనలో అత్యంత ధైర్యవంతురాలుగా జనాకర్షణ పథకాలతో ఇందిరమ్మగా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారని అన్నారు. బ్యాంకులను జాతీయం చేసి విప్లమాత్మక నిర్ణయం తీసుకున్న గొప్ప ధీరశాలి ఇందిర అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, రాజా పాల్గొన్నారు.



## భారత వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి స్వాతంత్రం కోసం పోరాటం చేసిన ఝాన్సీ లక్ష్మీబాయి పోరాట ప్రతిమ ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ఐ. ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1835 నవంబర్ 19న ఝాన్సీ లక్ష్మీబాయి వారణాసిలో జన్మించారని అన్నారు. ఆమె చేసిన పోరాటమే ప్రథమ స్వాతంత్ర పోరాటంగా దేశ చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు .1857 లో జరిగిన యుద్ధంలో ఆమె పోరాడి మృతి చెందారని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాజా, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలో స్థానిక జవహర్ కాలనీ లోని సాధన డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి, సుబ్బారావు హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు . సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ కొందరు కేటుగాళ్లు దొంగ వెబ్సైట్లు ప్రారంభించి ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ , వాట్సాప్ గ్రూపులలో లింకులను ఓపెన్ చేసి నేరాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు .ఇటీవల కాలంలో ఈ సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ప్రధానంగా వివిధ ఉద్యోగాలు చేసేటువంటి వారు విద్యార్థులు ఈ సైబర్ నేరాలకు గురవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సైదుబాబు, టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ ఎం రాజమోహన్ రావు, సాధన కాలేజ్ ప్రిన్సిపాల్, మరియు అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు .

## శకుంతలమ్మ మరణం బాధాకరం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రగాఢ సంతాపం

ప్రజాభూమి, అనంతపురము

జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు శకుంతలమ్మ మరణం బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ, మహిళా సమాఖ్య నాయకురాలుగా శకుంతలమ్మ అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుదికంటా నిలిచిన శకుంతలమ్మ సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీకి ఇవ్వాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడం అభినందనీయమని కొనియాడారు. బతికున్నంత కాలం సమాజ సేవ కోసం కృషి చేసిన శకుంతలమ్మ మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడటం ఆదర్శనీయమన్నారు. శకుంతలమ్మ మరణం పట్ల సిపిఐ రాష్ట్ర సమితి తరపున ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాన్నారు.

శకుంతలమ్మ మరణం పట్ల ప్రగాడ సంతాపం తెలియజేస్తున్నాను. %జూ×% రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్... శకుంతలమ్మ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి చెందాను. శకుంతలమ్మతో పాటు భర్త బ్నషేంద్ర బాబు సిపిఐపార్టీలో పెద ప్రజలు, కష్టజీవులకోసం ఎనలేని కృషి చేశారు. శకుంతల భర్తను కూడా %జూ× –ాశ్రీఖజ% లలో పని చేయించుటకు ఆమె ఎంతగానో సహాకరించారు. ఆమె కుంటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియపరుచుతున్నాను

## మహిళలు, ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన నాయకురాలు శకుంతలమ్మ

### ప్రగాఢ సానుభూతి తెలిపిన అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాభూమి, అనంతపురము

మహిళా కమ్యూనిస్టు నాయకురాలు శకుంతలమ్మ మృతి పట్ల అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె తన జీవితాన్ని మొత్తం మహిళలు, ప్రజల కోసం త్యాగం చేశారని కొనియాడారు. మహిళలు రాజకీయాల్లోకి రావాలంటేనే భయపడే రోజుల్లో ఆమె కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాల్గొన్నారని శ్లాఘించారు. ఆమె మృతి తర్వాత కూడా పార్థివదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించడం గొప్ప నిర్ణయమని కొనియాడుతూ కుటుంబ సభ్యులను ప్రశంసించారు. ఆమె ఆత్మకు శాంతికలగాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

## శకుంతలమ్మ మృతికి సిపిఎం నివాళి

ప్రజాభూమి, అనంతపురము

మహిళా సమాఖ్య నాయకురాలుగా అలుపెరుగని పోరాటాలు నడిపిన నాయకురాలు శకుంతలమ్మ మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. సంగమేశ్వర నగర్ లో ఆమె గృహంలో శకుంతలమ్మ పార్థివ దేహానికి జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్, ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి సందర్శించి నివాళి అర్పించారు. తాను యావజ్జీవితాన్ని ప్రజలు, మహిళల కోసం కృషి చేసిన శకుంతలమ్మ జీవితం ధన్యమనికొనియాడారు.

## సైబర్ క్రైమ్ లపై విద్యార్థులు యువత అవగాహనపొంది ఉండాలి.

### యువతకు హితవు బోధించిన కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

జెఎన్టియుకె ప్రాంగణంలో ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు జెఎన్ యుకె అండ్ యుసిఇకె ఎన్ఎస్ఎస్ యూనిట్లు మరియు జిల్లా పోలీసు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో అధ్యాపకులకు, సిబ్బందికి, విద్యార్థులకు 'సైబర్ భద్రత'పై మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు, జెఎన్టియుకె ఐటి అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్చార్జి డైరెక్టర్ ప్రొ.ఏ.ఎస్.ఎన్.చక్రవర్తిలు వేదికనలంకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మాట్లాడుతూ ప్రజలు, యువత తమ స్మార్ట్ ఫోన్లకు వచ్చే అనుమానాస్పద లింక్లను తెరవకుండా సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ ద్వారా తమ బ్యాంకు ఖాతాలలో డబ్బులను పోగోట్టుకున్నట్లయితే నిర్ణీత సమయంలో 1930 టోల్ ఫ్రీ నెంబరు ఫిర్యాదు చేయడం ద్వారా బ్యాంకు లావాదేవీలను స్తంభింపజేయవచ్చునన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించుకుని ఇతరులు సైబర్ మోసాలకు గురికాకుండా చూడాలన్నారు. మన దేశంలో 90 శాతం మంది స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తున్నారని, స్మార్ట్ ఫోన్ను వినియోగించేటపుడు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అపరిచిత ఫోన్ కాల్స్కు, అనుమానస్పద లింక్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రస్తుత తరుణంలో డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్, ఉద్యోగ మోసాలు, కెవైసి మోసాల పేర్లతో సైబర్ మోసాలు జరుగుతున్నాయని, వీటిపై అవగాహన పెంపొందించుకుని కుటుంబ సభ్యులకు, మిత్రులకు సైబర్ భద్రతపై తగు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు.కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లలో యాప్స్ను వినియోగించేటపుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు చేసేవారు ముఖ్యంగా యువతతో పాటు నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుంటారని, వారు అనుమానస్పద లింక్లను, లోన్ యాప్స్ను విస్మరించడంతో పాటు ఓటిపిలను తెలియజేయకూడదన్నారు.జెఎన్టీయుకె ఐటి అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్చార్జి డైరెక్టర్ ప్రొ.ఏ.ఎస్. ఎన్. చక్రవర్తి మాట్లాడుతూ పోలీసు విభాగం వారు ఎంతో నిబద్ధతతో మన సమాజానికి సేవ చేస్తున్నారన్నారు. మారుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని మనం ఎప్పటికప్పుడు జాగ్రత్తగా వ్యవహరించడం ద్వారా సైబర్ మోసాల బారిన పడకుండా ఉంటామన్నారు. .ఈ కార్యక్రమంలో సర్పవరం సిఐ బి.పెద్దిరాజు, ట్రాఫిక్ సిఐలు డి. రామారావు, ఎన్. రమేష్, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరత్నం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీ కె. రమణాజీ, శ్రీమతి ఎంవిఎస్ వి. కిరణ్మయి, డా.పి. వీరలక్ష్మి, పోలీసు సిబ్బంది, జెఎన్టియుకె విద్యార్థులతో పాటు నగరంలోని ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలు, శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మార్కాపురం డివిజన్ స్థాయి బంగారు బాల్యోత్సవాల పోటీలు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల డివిజన్ పరిధిలోని బంగారు బాల్యం బాలోత్సవాలు లో భాగంగా వ్యాసరచన, వాక్చాతుర్యం, చిత్రకళ, డ్రాయింగ్, లోగో, నినాదాలు పోటీలలో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప విద్యాధికారి సామ్యూల్ జాన్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు విధివిధానాలు వివరిం చారు. మొత్తం ఆరు విభాగాలలో పోటీలు నిర్వహించారు.ఒక్కొక్క విభాగం నుంచి ముగ్గురిని విజేతలుగా ప్రకటించారు.వాక్చాతుర్యం (ఎలక్యూషన్ ) నుంచి వై వి టి చంద్రిక బాలికల ఉన్నత పాఠశాల మార్కాపురం ప్రదమ బహుమతి.. కె శ్రీనివాసులు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం ద్వితీయ బహుమతి..వి జోషిత జిల్లా పరిషత్ పాఠశాల పెద్దారవీడు తృతీయ బహుమతి గెలుపొందారు..వ్యాసరచన పోటీలలో ఎస్ కెవి మెహేన్ జి.హెచ్. యస్. పొదిలి ప్రదమబహుమతి. ఎస్.కె సుల్తానా బేగం .జి.జే.సి.తురిమెళ్ళ ద్వితీయ బహుమతి. కె రామ్ చరణ్ తేజ ఎ.పి.మోడల్ స్కూల్ రాచర్ల




తృతీయ బహుమతి గెలుపొందారు.చిత్రకళ పోటీలో. కెజాన్ డేవిడ్ సెంటెన్సెస్ స్కూల్ మొదటి బహుమతి, బి శృతి కేజీబీవీపుల్లలచెరువు ద్వితీయ బహుమతి, జిప్రవీణ్కు మార్జడ్..పి.హెచ్.ఎఅమ్మవరంతృతీయబహుమతి .గెలుపొందారు. డ్రాయింగ్ పోటీలో. యు ఓబులమ్మ గవర్నమెంట్ హై స్కూల్ కంభం ప్రదమ బహుమతి, కె సులోచన ఆల్ఫా స్కూల్ పొదిలి ద్వితీయ బహుమతి, ఎస్ పల్లవి చైతన్య హై స్కూల్, ఎర్రగొండపాలెం తృతీయ బహుమతిగెలుపొందారు.లోగో పోటీలో.అంకిత ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ రాచర్ల ప్రదమ బహుమతి, బి నాగమణి కేజీబీవీ పుల్లలచెరువు ద్వితీయ బహుమతి, జె మధురిమ జెడ్ పి హెచ్ ఎస్ బాలికల మార్కాపురం తృతీయ బహుమతిగెలు పొందారు. .నినాదాల పోటీ. షేక్ ఆయేషా. జడ్.పి.హెచ్. ఎసబాలికలు కనిగిరి ప్రదమబహుమతి, ఎం మమత జడ్.పి.హెచ్.ఎస్ బొమ్మలాపురం ద్వితీయ బహుమతి, ఎస్ నందిని జడ్.పి.హెచ్.స్ చిన్న ఉప్పలపాడు తృతీయబహుమతిగెలు పొందారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు రాందాస్ నాయక్.టి.శ్రీనివాసులు. ఏ. శ్యామ్ సుధాకర్, ఎన్. వెంకటేశ్వర్లు,కె. గౌతం బాబు, ఒద్దుల రవి శేఖర్ రెడ్డి, షేక్. అమిర్ భాష, షేక్. మునీర్ భాష, ఆర్. శ్రీ రంగాచారి, ఎస్. భాస్కర్ రెడ్డి, ఏ. ప్రభాకర్ రెడ్డి, , ఓ. వెంకట వీరారెడ్డి జి. లక్ష్మి రమేష్ బాబు, బి. రత్నరాజు వి. సక్రు. నాయక్విద్యార్థులు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## జాతీయ రహదారిపై వెలగని వీధి లైట్లు

### - పట్టించుకోని హైవే అధికారులు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలం రాయవరం రైల్వే స్టేషన్ ప్రాంతం అంతా రాత్రివేళ అంధకారం అలుముకుంటోంది. వాహనాల రాక పోకల సమయంలో రాత్రి వేళ అటు ఇటుగా రహదారి దాటాల్సిన చిన్నారులు, వృద్ధులు తరచూ ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాల వెలుగులు కళ్లలో పడటంతో వాహనం మీదికి వస్తుందనే భయంతో వణికిపోతున్నారు. రహదారిపై విద్యుత్ వెలుగులు రాత్రివేళ కనిపించినట్లయితే వాహనాల వెలుగులతో ఇబ్బంది పెద్దగా ఉండదు. ఈ విషయాన్ని పదేపదే స్థానికంగా ఉన్న ఆర్అండ్బి అధికారులకు విన్నవించుకున్నా..రహదారి మా పరిధిలోనిది కాదని తప్పుకుంటున్నారు. జాతీయ రహదారి కార్యాలయం మార్కాపురంలో లేదని సమాధానం చెబుతున్నారు.కనీసం జాతీయ రహదారి పర్యవేక్షణాధికారుల ఫోన్ నెంబరు ఇచ్చినా ఫిర్యాదు చేస్తామని చెప్పుకున్నా. ఆ నెంబరు కూడా తెలియదనే సమాధానం వస్తోంది. ఈ రహదారిపై ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు నిత్యం రాత్రి, పగలు ప్రయాణం సాగిస్తూనే ఉంటారు. విద్యుత్ దీపాలు వెలగని సమస్యను ఎందుకు గుర్తించడం లేదో అర్థం కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు జాతీయ రహదారిపై రాత్రివేళ విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని, జరగబోవు ప్రమాదాలను నివారించాలని ప్రజలు, ప్రయాణీకులు విజ్ఞప్తి చేస్తున్నారు.565 పై.జాతీయ రహదారిపై విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో రోడ్డు దాటాలంటే భయంగా ఉంటోంది. వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఏడాదిగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ పిల్లలు రహదారిపైకి వెళ్లాలంటే పెద్దలు కావలా ఉండాల్సిన పరిస్థితిలు ఏర్పడ్డాయి. జాతీయ రహదారి అధికారులు స్పందించకపోతే ఆందోళనకు దిగాల్సి ఉంటుంది. తక్షణమే చర్యలు తీసుకోవాలి. స్థానికులు కోరుకుంటున్నారు స్థానికులు దేవుండ్ల ఏడుకొండలు తమ్మిశెట్టి శ్రీనివాసులు ఉమ్మడి వెంకటేశ్వర్లు స్థానికులు పాల్గొన్నారు

## పట్టు రైతులకు ప్రోత్సాహకాలు విడుదల చేయాలి

### -షెడ్ల నిర్మాణానికి 90 శాతం సబ్సిడి ఇవ్వాలి-రైతుల రుణమాఫీ చేయాలి

### - పట్టు రైతు సంఘ సమావేశంలో జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి

ప్రజాభూమి, హిందూపురంటౌన్



పట్టు రైతుకుల రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రోత్సాహక నిధులను వెంటనే విడుదల చేయాలని పట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్ట ణంలోని పట్టుగూళ్ల విక్రయ కేంద్రంలో ఉమ్మడి అనంతపురం జిల్లా పట్టు రైతుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి, గౌరవాధ్యక్షులు ధనాపురం వెంకట్రామిరెడ్డి సమక్షంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కే.సోము కుమార్, కార్యదర్శిగా సిద్ధారెడ్డి, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ రెడ్డి, హనుమంత రెడ్డి, ఎం. బసవరాజు, రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శిగా రామకృష్ణారెడ్డి, కోశాధికారిగా కేఆర్ నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు జిల్లా కమిటీ సభ్యులుగా 25 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు పట్టు రైతులను, రీలర్లను పూర్తిగా విస్మరించాయని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పట్టు రైతులకు, పట్టు రీలర్లకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను విడుదల చేసి ఆదుకోవాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఉన్న సమయంలో పట్టు రైతులకు పండించిన పట్టుకు ఎం.ఎస్.పి ధరలు నిర్ణయించాలని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కోరడం జరిగిందని, అయితే ఎం.ఎస్.పి.ఇవ్వడానికి సాధ్యం కాదని చెప్పి పట్టు రైతులు పండించిన కిలో పట్టు కు రూ.50 ప్రోత్సాహకం అందిస్తామని, రీలర్లకు రూ.130 ప్రోత్సాహకం అందిస్తూ జిఓను విడుదల చేయడంతోపాటు ప్రతి మూడు మాసాలకు ఒక సారి నిధులు విడుదల చేశారన్నారు. అయితే రాష్ట్రం విడిపోవడం, అనంతరం 2014 - 2019 మధ్య కాలంలో ఏర్పడిన టిడిపి ప్రభుత్వం అంతంత మాత్రంగా ప్రోత్సాహకాలు విడుదల చేసిందన్నారు. 2019 ఎన్నికల సమయానికి రూ.4కోట్ల వరకు బకాయిలు ఉన్నాయన్నారు. అనంతరం 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురంలో జరిగిన ఎన్నికల సభలో జ గన్ మోహన్ రెడ్డి పట్టు రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని, ఇస్తున్న ప్రోత్సాహకాన్ని రూ.50 నుంచి రూ.100 వరకు పెంచడంతో పాటు ఇతర హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం విస్మ రించారన్నారు. గతంలో 90 శాతం సబ్సిడితో పట్టు రైతులకు ఇస్తున్న చంద్రికలు, ఇతర పరికరాలు ఇవ్వలేదన్నారు. దీంతో పాటు రైతులకు ఇస్తున్న స్పింకర్లతో పాటు రేషం షెడ్డు నిర్మాణానికి ఇస్తున్న రూ. 4లక్షలు సైతం ఇవ్వడం లేదన్నారు. ప్రోత్సాహకాలు విడుదల చేయాలని సుమారు 12 సార్లు ముఖ్యమంత్రిని కలవాలని విజయవాడ వెళ్లి సజ్జల రామకృష్ణ రెడ్డిని కలిసి సమస్యను పూర్తిగా వివరించి, ప్రోత్సాహకాలు విడుదల చేయాలని కోరడం జరిగిందని, సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారని, ఎన్నికలు ముగిసిన పట్టు రైతులు, రీలర్ల సమస్యలను మాత్రం ఏ మాత్రం పట్టించు కోలేదన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రోత్సాహకాలు రూ.60కోట్లు విడుదల కావాల్సి ఉందన్నారు. ఒక్క హిందూపురంలోనే దాదాపు రూ.6 కోట్ల వరకు బకాయి ఉందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బకాయి ఉన్న ప్రోత్సాహకాలు విడుదల చేసి పట్టు రైతులను, రీలర్లను ఆదుకోవాలన్నారు. దీంతో పాటు షెడ్ల నిర్మాణానికి రూ.4లక్షలు ప్రభుత్వం ఇస్తున్నది. అయితే షెడ్డు నిర్మాణానికి రూ.16 లక్షల వరకు ఖర్చు అవుతుందని, 90 శాతం సబ్సిడి తో షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చేయాత ఇవ్వాలని కోరారు. దీంతో పాటు పట్టు రైతులకు గతంలో ఇస్తున్న సబ్సిడీలన్ని ఇచ్చి ఆదుకోవాలన్నారు. రాష్ట్రంలో సబ్సిడీలు ఇవ్వక పోవడంతో ఇక్కడ పండించిన పట్టును రైతులు కర్నాటకకు తీసుకెళ్లి అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల రైతులకు అధిక భారంతో పాటు పట్టు రీలర్లకు పూర్తి స్థాయిలో పట్టు గూళ్లు లభించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పట్టు రైతులకు, పట్టు రీలర్లకు ఇచ్చే రాయితీలు ఇచ్చి అదుకోవాలన్నారు. లేని పక్షంలో పట్టు రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో పట్టు రైతు సంఘం నాయకులతో పాటు పట్టు రైతులు పాల్గొన్నారు.

## ప్రాచీన కాలం నుంచే మూలకణాల వినియోగం




ప్రజా భూమి, రామచంద్రపురం

ప్రాచీన కాలం నుంచే మూలకణాల వినియోగం జరుగుతుందని, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఈ రంగం పై విస్తృతమైన పరిశోధనలు జరుగుతున్నాయని శ్రీ శ్రీనివాస ఆయుర్వేదిక్ ఫారస్ విశ్రాంత ప్రొడక్షన్ సూపర్ వైజర్ డాక్టర్. ఎ. రాజేంద్ర ప్రసాద్ పెర్కొన్నారు. మంగళవారం రామచంద్రపురం మండలంలోని వెంకట్రామాపురం వద్ద ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ఆవరణలో 63 వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకుని మూడవ రోజు నిర్వహించిన కార్యక్రమంలో డా. ఎ. రాజేంద్రప్రసాద్ వక్తగా హాజరై ఉపన్య సించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మూల కణాల ద్వారా అనేక వ్యాధులకు ఔషధాలు కనుగొనచ్చని తద్వారా ప్రజలను రక్షించడానికి వలెంతుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నిరంజన్ బాబు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు రామచంద్రా పురంలో ర్యాలీ నిర్వహించారు. నిరంజన్ బాబు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సవాళ్లు ఎదుర్కోవడంతో ఫార్మ సిస్టుల ప్రాముఖ్యత గురించి వివరించారు.వారోత్సవాలలో భాగంగా వక్తృత్వ పోటీలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు, విభాగాధిపతులు, బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతిలో జాప్ ఆవిర్భావ వేడుకలు



ప్రజా భూమి,చంద్రగిరి:( తిరుపతి)

జర్నలిస్టుల సంక్షేమానికి జాప్ యూనియన్ నిరంతరం కృషి చేస్తూనే వుంటుందని జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర కార్యదర్శి కల్లుపల్లి సురేంధర్ రెడ్డి అన్నారు. జాప్ యూనియన్ 32వ ఆవిర్భావ వేడుకలను మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జాప్ తిరుపతి జిల్లా అధ్యక్షులు, తిరుపతి ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యదర్శి విజయ్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జాప్ రాష్ట్ర కార్యదర్శి కల్లుపల్లి సురేంధర్ రెడ్డి మాట్లాడుతూ పెండింగులో వున్న జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను వెంటనే మంజూరు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా అక్రిడేషన్లను కోత పెట్టకుండా అందరికి మంజూరు చేయాలని, ప్రైవేటు విద్యా సంస్థల్లో జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం రాయితీ అందించేలా చూడాలని, జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ని మరింతగా అభివృద్ధి పరచాలని, బస్సు, రైల్వే పాసులను సకాలంలో అందేలా ప్రభుత్వం చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జాప్ నాయకులు మునికృష్ణయ్య, రమణారెడ్డి, పీటర్, నాగార్జున, శేఖర్, శ్రీనివాసులులు, రోషన్, చంద్రశేఖర్, గోఫి, రాముర్తి తదితరులు పాల్గొన్నారు.

## శకుంతలమ్మ మరణం పార్టీకి తీరని లోటు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్

ప్రజాభూమి, అనంతపురము

మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు శకుంతలమ్మ మరణం పట్ల ప్రగాడ సంతాపం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. శకుంతలమ్మ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి చెందానని, ఆమె మరణం పార్టీకి లోటు అన్నారు. శకుంతలమ్మతో పాటు ఆమె భర్త బ్నష్యేంద్ర బాబు కూడా సిపిఐ పార్టీలో పేద ప్రజలు, కష్టజీవుల కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. తన భర్తను కూడా సిపిఐ–ఏఐటియుసిల్లో పని చేయించుటలో ఆమె ఎంతగానో సహకరించారని కొనియాడారు. శకుంతలమ్మ మృతి పట్ల ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

# ఆ విషయంలో తప్పు జరిగింది



అగ్ర కథానాయిక సమంత సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుందనే విషయం తెలిసిందే. తరచు అభిమానులతో సంభాషిస్తూ వారు అడిగిన ప్రశ్నలకు నిజాయితీగా సమాధానమిస్తుంది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ వేదికగా నిర్వహించిన 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో అభిమానులతో ముచ్చటించింది సమంత. కొన్ని సినిమాల ఎంపిక విషయంలో తాను తప్పుడు నిర్ణయాలు తీసుకున్నానని, అందుకే ఆశించిన విజయాలు దక్కలేదని చెప్పింది. ఆమె మాట్లాడుతూ 'కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. కథల ఎంపికలో నేను చేసిన తప్పుల వల్ల విజయాలకు దూరమయ్యాను. నా ఫెయిల్యూర్స్‌ను మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నా. కొన్ని చిత్రాల్లో నా బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వలేకపోయాననే బాధ కూడా ఉంది. అపజయాల నుంచి పాఠాలు నేర్చుకున్నా. ఇక నుంచి ప్రతీ సినిమాను ఓ సవాలుగా స్వీకరిస్తా. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచేందుకు ప్రయత్నిస్తా' అని చెప్పింది. ఆమె నటించిన హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ' ఈ నెల 8 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది



# లక్నోలో హంగామా

రామ్‌చరణ్, శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. సంక్రాంతి కానుకగా జనవరి 10న తెలుగు, తమిళ, హిందీ భాషల్లో భారీ ఎత్తున ఈ సినిమా విడుదల కానుంది. ఇప్పటివరకూ రామ్‌చరణ్ నటించిన చిత్రాలకు పూర్తి భిన్నమైన సినిమాగా 'గేమ్‌చేంజర్' నిలుస్తుందని, నటుడిగా ఆయన్ని మరోస్థాయిలో నిలబెట్టే సినిమా అవుతుందని నిర్మాత దిల్‌రాజు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో తండ్రీకొడుకులైన అప్పన్న, రామ్‌నందన్‌లుగా రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్న విషయం తెలిసిందే. విభిన్నమైన పీరియడ్స్‌లో ఈ పాత్రలు ఉంటాయని సమాచారం. ఫ్లాష్‌బ్యాక్‌లో వచ్చే తండ్రి ఎపిసోడ్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని తెలుస్తున్నది. తండ్రి పాత్రకు జోడీగా అంజలి నటిస్తుండగా, కొడుకు రామ్‌నందన్‌కు జంటగా కైరా అద్వాణీ కనిపించనున్నది. ఇంకా శ్రీకాంత్, సముద్రఖని, ఎస్.ఎజె.సూర్య, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇదిలావుంటే.. నిర్మాత దిల్‌రాజు ఈ సినిమా ప్రచారాన్ని వేగవంతం చేశారు. అందులో భాగంగా ఈ నెల 9న లక్నోలో ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నారు. లక్నోలో ఇంత భారీగా టీజర్ రిలీజ్ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడం విశేషం.

# ఇక ఆ రోజు పండగే!



'శ్రీకాకుళంలోని కొందరు మత్స్యకారుల జీవితం, సముద్రంలో వారు ఎదుర్కొన్న సంఘటనలు దేశం మొత్తాన్ని కదిలించాయి. ఈ కథ వినగానే వెంటనే చేయాలనిపించింది. నా పాత్రలో సహజత్వం కోసం శ్రీకాకుళం వెళ్లి మత్స్యకారులతో గడిపి వారి అనుభవాలను తెలుసుకున్నా. నటుడిగా నాకు మరో స్థాయినిచ్చే చిత్రమవుతుంది' అన్నారు నాగచైతన్య. ఆయన కథానాయకుడిగా చందు మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై బన్నీ వాసు నిర్మించిన 'తండేల్' చిత్రాన్ని ఫిబ్రవరి 7న విడుదల చేయబోతున్నారు. సాయిపల్లవి కథానాయికగా నటించింది. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాగచైతన్య మాట్లాడుతూ 'రిలీజ్ డేట్‌పై నేను చాలా సంతోషంగా ఉన్నా. ఇలాంటి సినిమాను ఎప్పుడు విడుదల చేసినా ఆ రోజు పండగలాగే ఉంటుంది. అంత గొప్ప కథతో ఈ సినిమా తెరకెక్కింది' అన్నారు. చిత్ర సమర్పకుడు అల్లు అరవింద్ మాట్లాడుతూ 'పర్‌ఫెక్ట్ డేట్‌కు సినిమాను ప్రేక్షకుల ముందుకుతీసుకురావడం ఆనందంగా ఉంది. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. తప్పకుండా అందరికి నచ్చుతుంది' అన్నారు. ఈ సినిమాను వందకోట్ల క్లబ్‌లో చేర్చుతామని, సాయిపల్లవి..నాగచైతన్య వంటి టాలెంటెడ్ ఆర్టిస్టులు ఉన్నప్పుడు ఆ స్థాయి కలెక్షన్స్ సాధించడం పెద్ద విషయమేమీ కాదని, అక్కినేని అభిమానులందరూ కాలర్ ఎగరేసేలా సినిమా ఉంటుందని నిర్మాత బన్నీ వాసు పేర్కొన్నారు. చాలా ఎఫర్ట్స్ పెట్టి ఈ సినిమా చేశామని, మంచి కంటెంట్ ఉన్న సినిమా ఎప్పుడు వచ్చినా ప్రేక్షకులకు నచ్చుతుందని సాయిపల్లవి చెప్పింది. ఈ సినిమా విజయంపై పూర్తి నమ్మకంతో ఉన్నామని దర్శకుడు చందు మొండేటి తెలిపారు.

# నాని 'ప్యారడైజ్'



పెరిగిన ఇమేజ్ దృష్ట్యా పాన్ ఇండియా సినిమాలనే ప్లాన్ చేస్తున్నారు హీరో నాని. ప్రస్తుతం ఆయన చేతిలో రెండు సినిమాలున్నాయి. అందులో ఒకటి 'దసరా' ఫేం శ్రీకాంత్ ఓదెల సినిమా కాగా, రెండోది శైలేష్ కొలను ఫ్రాంచైజీ 'హిట్ 3'. ఈ రెండు పాన్ ఇండియా సినిమాలు త్వరలో సెట్స్‌కి వెళ్లనున్నాయి. పాన్ ఇండియా రిలీజ్‌ని దృష్టిలో పెట్టుకొని టైటిల్స్ విషయంలో మేకర్స్ ఆచితూచి వ్యవహరిస్తున్న రోజులివి. 'హిట్ 3' టైటిల్ ఎలాగూ పాన్‌ఇండియాకు పర్‌ఫెక్ట్‌గా సరిపోతుంది. మరి శ్రీకాంత్ ఓదెల సినిమా టైటిల్ కూడా అలాగే యూనివర్సల్‌గా ఉంటే బాగుంటుదని నాని ఫీలవుతున్నారట. అందుకే.. ఈ సినిమాకు 'ప్యారడైజ్' అనే టైటిల్ అనుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం. 'ప్యారడైజ్' అంటే స్వర్గం. ప్యారడైజ్ అనే ఫిక్షనల్ ఏరియాలో ఈ కథ జరుగతుందట. అందుకే ఈ కథకు ఈ టైటిల్ యాప్ట్‌గా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ టైటిలే ఖరారయ్యే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి.



# సరిపడా నవ్వులిస్తాం

'రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వించే ఎంటర్టైనర్ ఇది. శ్రీనువైట్ల కామెడీని, వైవీఎస్ చౌదరి సాంగ్స్ స్టైల్‌ని ఇన్‌స్పిరేషన్‌గా తీసుకొని ఈ మూవీ చేశాను. నిర్మాత రామ్‌కుమార్ సహకారం వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. మీ టికెట్ ధరకు సరిపడా నవ్వులు అందిస్తాం.' అని దర్శకుడు సాయికిశోర్ మచ్చా అన్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన లవ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ధూం ధాం'. చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ జంటగా నటించారు. ఎం.ఎస్.రామ్‌కుమార్ నిర్మాత. ఈ నెల 8న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు మాట్లాడారు. అతిథులుగా విచ్చేసిన దర్శకులు శ్రీనువైట్ల, వైవీఎస్ చౌదరి, సాయిరాజేశ్, నిర్మాతలు దామోదరప్రసాద్, బెక్కెం వేణుగోపాల్ చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. బ్యూటిఫుల్ విజువల్స్, మంచి పాటలు ఉన్న సినిమా ఇదని, తన కుమారుడు చేతన్‌కి ఈ సినిమా మంచి బ్రేక్ అవుతుందని, సాయికిశోర్ మచ్చా దర్శకత్వం, గోపీసుందర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రధాన బలాలని నిర్మాత రామ్‌కుమార్ చెప్పారు. ఇంకా హీరో హీరోయిన్లు చేతన్‌కృష్ణ, హెబ్బా పటేల్‌లతోపాటు, నటులు సాయికుమార్, బెనర్జీ, గోపరాజు రమణ, నవీన్, ప్రవీణ్, గిరిధర్, గీత రచయిత రామజోగయ్యశాస్త్రి కూడా మాట్లాడారు.

# శ్రీచక్రాన్వేషణ నేపథ్యంలో



'సినిమాలంటే ఇష్టం. చిన్నప్పట్నుంచీ దర్శకుడ్ని కావాలనేది నా కల. అందుకే ఫిల్మ్ స్కూల్‌లో జాయిన్ అయ్యాను. ఆ తర్వాత కొన్ని షార్ట్ ఫిల్మ్స్ కూడా చేశాను. వాటికి అవార్డులు కూడా వచ్చాయి. ఆ కాన్ఫిడెంట్‌తోనే ఇప్పుడు 'రహస్యం ఇదం జగత్' సినిమా చేశాను. నిజానికి ఈ కథ నన్ను వెతుక్కుంటూ వచ్చింది. మనదేశానికి చెందిన శ్రీచక్రం గురించి అమెరికాలో అన్వేషణ జరిగింది. అమెరికాలో ఆ అన్వేషణ జరిగిన ప్రదేశానికి నేనుండే ప్లేస్ చాలా దగ్గర. ఆ శ్రీచక్ర అన్వేషణ నన్ను బాగా ఇన్‌స్పైర్ చేసింది. అందుకే ఆ నేపథ్యంలో కథ రాసుకున్నాను.' అని చెప్పారు దర్శకుడు. కోమల్ ఆర్ భరద్వాజ్. ఆయన దర్శకత్వంలో రూపొందిన సైన్స్ ఫిక్షన్ మైథలాజికల్ థ్రిల్లర్ 'రహస్యం ఇదం జగత్'. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానసవీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలు. పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల నిర్మాతలు. ఈ నెల 8న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు కోమల్ ఆర్.భరద్వాజ్ విలేకరులతో ముచ్చటించారు. ఈ కథలో ఆడియన్స్ థ్రిల్ అయ్యే అంశాలు ఉన్నాయని, పురాణాలు, పూర్వీకుల గురించి ఇంట్రస్టింగ్ పాయింట్స్ ఉన్నాయని, కథకు తగ్గట్టుగా కేరక్టర్లు, ఎలిమెంట్స్ ఉంటాయని దర్శకుడు చెప్పారు.



# ఆస్కార్‌కు ఇండియన్ షార్ట్ ఫిల్మ్

కన్నడ జానపద కథ ఆధారంగా రూపొందించిన లఘు చిత్రం 'సన్‌ఫ్లవర్స్ వర్ ది ఫస్ట్ వన్ టు నో' ఆస్కార్ బరిలో నిలిచింది. లైవ్ యాక్షన్ విభాగంలో ఈ షార్ట్‌ఫిల్మ్‌ను ఎంపిక చేశారు. 16 నిమిషాల నిడివిగల ఈ లఘు చిత్రానికి చిదానంద దర్శకత్వం వహించారు. ఒక గ్రామంలో వృద్ధురాలు ఓ కోడిని దొంగిలిస్తుంది. ఈ విషయంలో ఆమెతో గ్రామస్తులు పంచాయతీకి దిగుతారు. ఈ క్రమంలో జరిగే సంఘటనలేమిటన్నదే చిత్ర ఇతివృత్తం. పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ఈ షార్ట్ ఫిల్మ్ అవార్డులను గెలుచుకుంది. ప్రతిష్ఠాత్మక కేన్స్ చిత్రోత్సవంలో ఈ ఏడాది వివిధ దేశాలకు చెందిన లఘు చిత్రాలతో పోటీపడి మొదటి బహుమతి గెలుచుకుంది. బెంగళూరు ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కూడా విజేతగా నిలిచింది. షార్ట్‌ఫిల్మ్ కేటగిరీలో ఈ సినిమా ఆస్కార్‌కు ఎంపికయ్యే అవకాశాలున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. 2025 ఆస్కార్‌కుగాను భారత్ నుంచి 'లాపతా లేడీస్' చిత్రం అధికారికంగా ఎంపికైన విషయం తెలిసిందే.

# ఆయన కళ్లలో కన్నీళ్లు చూశా



'మా 'అమరన్'ని ఇంతబాగా ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఈ సినిమా చూస్తూ కమల్ హాసన్ చాలా ఎమోషనల్ అయ్యారు. ఆయన కళ్లలో నీళ్లు చూశాను. ఫిమేల్ పర్‌స్పెక్టివ్ నుంచి కథని నడిపించడం ఆయన చాలా బాగా నచ్చింది. ఎమోషన్‌తో పాటు యాక్షన్‌ని కూడా బాగా తీశావ్ అని మెచ్చుకున్నారు. ఆయన ప్రశంస ఎప్పటికీ మర్చిపోను' అన్నారు దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి. ఆయన దర్శకత్వంలో శివకార్తికేయన్, సాయిపల్లవి జంటగా రూపొందిన చిత్రం 'అమరన్'. మేజర్ ముకుంద్ వరదరాజన్ బయోపిక్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని ఆర్.మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్టైన్మెంట్‌తో కలిసి కమల్‌హాసన్ నిర్మించారు. సుధాకర్‌రెడ్డి, నిఖితారెడ్డి తెలుగులో విడుదల చేశారు. అక్టోబర్ 31న విడుదలైన ఈ సినిమా దిగ్విజయంగా ప్రదర్శింపబడుతున్నదని దర్శకడు రాజ్‌కుమార్ పెరియసామి ఆనందం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో ముచ్చటించారు. 'శివకార్తికేయన్ ఈ కథకు బాగా కనెక్ట్ అయిపోయారు. విన్నవెంటనే చేస్తానని చెప్పేశారు. ఇక కథానాయిక ఇందు పాత్రకి సాయిపల్లవి పర్‌ఫెక్ట్‌గా ఉంటుందని ముందే అనుకున్నాను. అనుకున్నట్టే ఆ పాత్రకు ప్రాణం పోసింది తను' అని చెప్పారు దర్శకుడు రాజ్‌కుమార్. ప్రారంభం, ముగింపు ముందే తెలిసిన ఇలాంటి కథను ఎంగేజింగ్‌గా చెప్పడం, రియాల్టీని, ఫిక్షన్‌ని బ్యాలెన్స్ చేయడం, ఒరిజినల్ ఇన్సిడెన్స్‌ని రీక్రియేట్ చేయడం ఛాలెంజ్‌గా కాకుండా, ఓ బాధ్యతగా భావించాననీ, స్క్రీన్‌ప్లేను క్లియర్‌గా రాసుకొని, ప్రతి షాట్ పేపర్‌పై ప్లాన్ చేసుకొని జాగ్రత్తగా తీశానని, ఈ సినిమా విషయంలో సహకరించిన ముకుంద్ వరదరాజన్ ఫ్యామిలీకి కూడా థ్యాంక్స్ చెప్పుకుంటున్నానని రాజ్‌కుమార్ అన్నారు.



# మధ్యతరగతి తల్లి కథ

రచిత మహాలక్ష్మీ, కమల్ కామురాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'తల్లి మనసు'. వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకత్వం వహిస్తున్నారు. సీనియర్ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ఈ నెలలోనే విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. 'ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రేమమూర్తి అయిన ఓ తల్లి తన జీవితగమనంలో ఎదుర్కొన్న సంఘటనలేమిటన్నదే చిత్ర ఇతివృత్తం. మధ్యతరగతి తల్లి సంఘర్షణకు అద్దం పడుతూ హృదయాన్ని కదిలిస్తుంది' అని చిత్రబృందం పేర్కొంది. రఘుబాబు, శుభలేఖ సుధాకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథా విస్తరణ: ముత్యాల సుబ్బయ్య, సంగీతం: కోటి, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వి.శ్రీనివాస్ (సిప్పీ).

# యువతకు నచ్చే ఫ్యామిలీ సినిమా



హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి ప్రధాన పాత్రధారులుగా రూపొందిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. విక్రమ్ రెడ్డి దర్శకుడు. బెక్కెం వేణుగోపాల్, సృజన్‌కుమార్ బొజ్జం నిర్మాతలు. ఈ నెల 22న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. యూత్‌కి నచ్చే అంశాలు, కుటుంబ భావోద్వేగాల మేళవింపుగా ఈ సినిమా ఉంటుందని, గుడ్ కంటెంట్‌తో తెరకెక్కిన ఈ సినిమా అన్ని హక్కులూ అమ్ముడుపోవడం ఆనందంగా ఉందని, 22న సినిమా విడుదల కానున్నదని, 21న ప్రీమియర్లు ప్లాన్ చేశామని, తప్పకుండా అందరికీ నచ్చే సినిమా అవుతుందని నిర్మాత బెక్కెం వేణుగోపాల్ నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా చిత్ర యూనిట్ మొత్తం మాట్లాడారు.



# యథార్థ సంఘటనల ఆధారంగా..


సతీష్‌బాబు రాటకొండ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం 'జాతర'. రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి నిర్మాతలు. ఈ నెల 8న ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'యథార్థ సంఘటనల ఆధారంగా ఈ కథ రాశాను. చిత్తూరు జిల్లాలోని ఓ జాతర నేపథ్యంలో కథ నడుస్తుంది. ఆ గ్రామం కట్టుబాట్లు, ఆచారవ్యవహారాలను ఆవిష్కరిస్తూ ఆద్యంతం ఉత్కంఠను పంచుతుంది. ఇంటెన్స్ విలేజ్ డ్రామాగా మెప్పిస్తుంది' అన్నారు. గ్రామీణ నేపథ్యంలో వినూత్నమైన కథ ఇదని, ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినందిస్తుందని నిర్మాతలు పేర్కొన్నారు. ఈ సినిమాలో అభినయానికి ప్రాధాన్యం ఉన్న పాత్రలో నటించానని కథానాయిక దీయా రాజ్ చెప్పింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# అమ్మవారి నేపథ్యంలో ఆదిపర్వం



'కడప దగ్గరలోని ఎర్రగుడి అమ్మవారి నేపథ్యంలో తెరకెక్కించిన సినిమా 'ఆదిపర్వం'. 1974-90 మధ్యకాలంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తీశాను. అమ్మోరు, అరుంధతి చిత్రాల తరహాలో ఈ సినిమా ఉంటుంది. మంచు లక్ష్మి ఇందులో ముఖ్యపాత్ర పోషించారు. ఆమె పాత్ర సినిమాకు హైలైట్‌గా నిలుస్తుంది' అని దర్శకుడు సంజీవ్ మేగోటి అన్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఆదిపర్వం'. మంచు లక్ష్మి, ఎస్తేర్, శివ కంఠమనేని ముఖ్యపాత్రధారులు. ఆదిత్య ఓం కీలక పాత్ర పోషించారు. రావుల వేంకటేశ్వరరావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్, ఏఐ ఎంటర్టైన్మెంట్స్ పతాకాలపై రూపొందిన ఈ చిత్రం ఈ నెల 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మంగళవారం విలేకరులతో ముచ్చటించారు. ఆడియన్స్‌కి అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇదనీ, తప్పకుండా అందరికీ నచ్చుతుందని, కన్నడలో కూడా సినిమా గ్రాండ్‌గా విడుదల అవుతున్నదని దర్శకుడు సంజీవ్ తెలిపారు.

# రీటా టార్గెట్ ఎవరు?



'రీటా ఓ మధ్యతరగతి అమ్మాయి. చాలా ధైర్యవంతురాలు. ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఒంటరిగా ఎదుర్కొంటుంది. గన్స్‌తో పాటు ఆయుధాలను వాడటంలో మంచి ప్రావీణ్య ఉంటుంది. ఇంతకి ఆ అమ్మాయి నేపథ్యం ఏమిటి? తను పోలీసా? లేకా అండర్‌వరల్డ్ ఏజెంటా? ఈ విషయాలన్ని తెలియాలాంటే 'రివాల్వర్ రీటా' సినిమా చూడాల్సిందే అంటున్నది చిత్ర బృందం. కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రివాల్వర్ రీటా'. జేకే చంద్రు దర్శకుడు. జగదీష్ పళనిస్వామి నిర్మాత. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా తెలుగు హక్కులను నిర్మాత రాజేష్ దండా సొంతం చేసుకున్నారు. హాస్యమూవీస్ పతాకంపై ఆయన తెలుగు రాష్ట్రాల్లో చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాలో కీర్తి సురేష్ పాత్రలో భిన్న పార్శ్వాలుంటాయని, రివాల్వర్ రీటా అసలు లక్ష్యమేమిటన్నది ఆసక్తికరంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. రాధిక శరత్‌కుమార్, రెడిన్ కింగ్స్లీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సీన్ రోల్డాన్, దర్శకత్వం: జేకే చంద్రు.

## పారిశుద్ధ్య కార్మికులకు బీమా ఏర్పాటు హర్షించదగ్గ విషయం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత బీమా సౌకర్యాన్ని పంచాయతీ తరపున కల్పించడం గొప్ప విషయమని ఇందుకుగాను కృషిచేసిన సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డిని అభినందిస్తున్నట్లు జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఉప మండల అధ్యక్షులు సి భాష, ఎంపీడీవో రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వరల్డ్ టాయిలెట్స్ డే సందర్భంగా మండలంలోని రంగసముద్రం పంచాయతీ సచివాలయం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కార్మికునికి పంచాయతీ నిధులతో 10 లక్షల విలువైన వ్యక్తిగత బీమా సౌకర్యాన్ని అందజేస్తున్నట్లు సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ టాయిలెట్స్ ఉపయోగించి వ్యాధులు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం కార్మికులకు మదర్ థెరెసా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ చిత్త గిరి ప్రణీత రెడ్డి 1500 విలువగల నిత్యవసర సరుకులను బట్టలను అందజేయడంతో పాటు దృశ్యాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కలవకూరి రమణ, జల్లి చెంద్రాయుడు, మహబూబ్ పీరా, పంచాయతీ కార్యదర్శి రాజీవ్ రెడ్డి, వార్డు మెంబర్లు మోపురి వెంకటసుబ్బయ్య, పీరయ్య, ఇండ్ల చెన్నారెడ్డి, గురెడ్డి పంచాయతీ పరిధిలోని సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత, వికాస విభాగం చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలం జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావును సిద్ధవటం గ్రామ నివాసి రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ మంగళవారం ఆయనను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధవటం మండలంలో ఉన్న చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పట్టు, విపరీతంగా పెరగడం వల్ల చేనేత కార్మికుల పరిస్థితి ధనీయంగా మారిందని చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యాత్మక ప్రదేశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎఫ్ఓ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలంలోని ఫారెస్ట్ అటవీ శాఖ సమస్యాత్మక ప్రాంతాలను మంగళవారం కడప, ఫ్లెయింగ్ స్క్వాడ్ డీఎఫ్ఓ రాజశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్లపల్లి బేస్ క్యాంప్ సాకిరేవులు, బండి గాని సెల, రోళ్ళబోడు వంటి ప్రదేశాలను ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బందికి, వన్యప్రాణి సంరక్షణ, ఎర్రచందనం, పరిరక్షణ పై సిబ్బందికి పలు విలువైన సూచనలు అందించామని అటవీ ప్రాంతంలో కొండ సంపద తరలిస్తే చర్యలు తప్పవని కొన్ని ప్రాంతాలలో బృందాలుగా విడిపోయి నిఘా వేగవంతం చేశావని వన్యప్రాణులు వేటాడిన శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఫ్లెయింగ్ స్క్వాడ్ ఎఫ్ ఆర్ వో మదన్ మోహన్ రెడ్డి సిద్ధవటం అటవీ క్షేత్ర అధికారి కళావతి, డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఎఫ్ బి ఓ విశ్వనాథ్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## చిత్ర లేఖన పోటీలు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథా లయ శాఖ ఆధ్వర్యంలో గ్రంథా లయ రూపు రేఖల పైన చిత్రలేఖన పోటీలను విద్యార్థులకు నిర్వహిం చామని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యస్. నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాఖ అధిపతి పొట్లన్నగారి మాధవరావు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయల చిత్రలేఖన పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారినైపుణ్య, ప్రతిభ పాటవలను ప్రదర్శించారు. ఈ యొక్క పోటీలలో మొదటి, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను ఈ నెల 20వ తేదీన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశాలలో అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చరిత్ర శాఖాధ్యాపకులు బాలకొండ గంగాధర్, తెలుగు శాఖ అధిపతి డాక్టర్ నాగ లక్ష్మి దేవి, కామర్స్ అధ్యాపకురాలు డాక్టర్ మల్లేశ్వరమ్మ, రేష్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేత్ర దానం కుటుంబ సంప్రదాయం కావాలి

### ప్రముఖ పారిశ్రామిక వేత్త నర్రెడ్డి శివప్రకాష్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల టౌన్



మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసే బృహత్కార్యం ప్రతి కుటుంబం ఒక కుటుంబ సంప్రదాయం కావాలి అని పులివెందుల పట్టణం లోని ప్రముఖ పారిశ్రామిక వేత్త నర్రెడ్డి శివప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో ఆయన తల్లి నర్రెడ్డి పుల్లమ్మ మరణించడం, ఆమె కళ్ళు దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త శివప్రకాష్ రెడ్డి కి ఆయన తల్లి నేత్రదాత పుల్లమ్మ జ్ఞాపికను స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు చేతులమీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ బంధువులు లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం చేసేందుకు అంగీకారం తెలిపుతూ 9966509364 లేదా 7093204537 లకి సంప్రదించి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటు పడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు

## హెచ్ఎం నుండి ప్రతి ఉపాధ్యాయుడు మండల హెడ్ క్వార్టర్లో నివసించాలి

- క్రమశిక్షణ రాహిత్యం,మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడం లేదు.
- రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లింగమయ్య,

ప్రజాభూమి ముద్దనూరు.






స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం రాయల సీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించారు. సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు జగన్, లింగమయ్య,మాట్లాడతూ అయితే అక్కడి విద్యార్థులు భోజనం టైం లో ఎక్కడపడితే అక్కడ కూర్చొని భోజనం చేస్తున్నారు అక్కడ హెడ్మాస్టర్ గాని టీచర్స్ గాని చెప్పేటోళ్లు లేక వాళ్ళ ఇష్టానుసారం ప్రకారం గోడలపైన కాంపౌండ్ పైన ఇసుకలో కూర్చొని రకరకాలుగా భోజనం చేస్తుంటే అక్కడి హెడ్మాస్టర్ గారి క్రమశిక్షణ ఎంతవరకు అనేది అక్కడ అర్థమవుతున్నా విషయం ఆ విషయం పైన మేము అక్కడి టీచర్స్ ను వివరణ అడుగుతే ఎంతమందినీ మేము కంట్రోల్ చేయాలి అనడం బాధాక రమైన విషయం ఎందుకంటే లక్షలు జీతాలు తీసుకుం టున్నారు విద్యార్థులు ఎట్ల పోయిన మాకు సంబంధం లేదు వాళ్ళు నష్టపోయిన వాళ్ళు ఇవన్ని వినకపోయినా మేం చేసే పని చేస్తాం అనే విధంగా వ్యవహరించడం చాలా దుర్మార్గమైన పరిస్థితి ఒక క్రమశిక్షణ పద్ధతిలో విద్యార్థులకు భోజనం పెట్టించడం లేదు. అదేవిధంగా విద్యార్థులకు ఈరోజు మెనూ ప్రకారం కూర గాయల పలావు గుడ్డు, ఉర్లగడ్డ కుర్మా ఉన్నప్పటికీ అక్కడి వంటవాళ్ళు పులిహోర చట్నీ పెట్టడం చాలా బాధాకరమైన విషయం ఎందుకంటే అక్కడి హెడ్మాస్టర్ గారు భోజనం పరిశీ లించకుండా అక్కడ మెనూ కూడా హెడ్మాస్టర్ పరిశీలిం చకుండా అక్కడ టీచర్స్ గాని పరిశీలించకుండా విద్యార్థుల కంటే ముందే హెడ్మాస్టరు రాజా బాబు ఆయన సొంత గృహా నికి భోజనానికి వెళ్లడం చాలా దుర్మార్గమైన విషయం ఫస్ట్ విద్యార్థుల సౌకర్యం చూసుకోవాలి అట్లా కాకుండా వాళ్ల సౌకర్యాలు చూసుకుం టున్నారు తప్పా విద్యార్థుల సౌకర్యాలు చూసుకోవడంలో విఫలమయ్యారని తక్షణమే హెడ్మాస్టర్ డ్యూటీ కి గైర్హాజరు అవుతున్న ఈయనను విధుల నుండి తొలగించాలని వారు ఉన్నతాధికారలను కోరారు. ఎందుకంటే విద్యార్థులు సమస్యలు పట్టించుకోకుండా వారి స్వలాభాల కోసం పాటుపడుతున్నారు తప్పా ఈరోజు విద్యార్థులకు భోజనం ఏ విధంగా పెడుతు న్నారు బోధన సిబ్బంది ఏం చెబుతున్నారు వాళ్ళు ఏం వింటున్నారు అనేది పక్కన పెట్టి విద్యార్థులను పట్టిం చుకోవడంలో విఫలమయ్యారని వారు విమర్శిం చారు అదేవిధంగా ప్రభుత్వ ప్రతి టీచర్ ఉద్యోగి మండల హెడ్ క్వార్టర్ లో ఉండాలని నిబంధన ఉన్నప్పటికీ ఏ ఒక్క టీచర్ గాని ఇక్కడి హెడ్మాస్టర్ రాజబాబు గారు గాని మండల హెడ్ క్వార్టర్ లో నివసించకపోవడం సమయపాలన పాటించకపోవడం అనేది ప్రభుత్వాన్ని, విద్యార్థులను మోసం చేసినట్టే అని వారు విమర్శించారు, తక్షణమే జిల్లా కలెక్టర్ గారు జిల్లా విద్యాశాఖ అధికారులు ఈయనపై చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని ప్రతి ప్రభుత్వ టీచర్ ఉద్యోగి మండల హెడ్ క్వార్టర్ లో నివసించే విధంగా చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఉద్యమాలను చేపడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం కార్యక్రమంలో జమ్మలమడుగు డివిజన్ అధ్యక్షులు నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరమ్మ 107వ జయంతి వేడుకలు

**ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటా సౌభాగ్యం - కాంగ్రెస్ తోనే సాధ్యం**

**దేశం సుభిక్షంగా ఉండాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమన్న మూలం ధ్రువ కుమార్ రెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల



దేశం సుభిక్షంగా ఉండాలన్న, ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలన్నా,ఇంటింటా సౌభాగ్యం విరిసిల్లాల న్నా కాంగ్రెస్ తోనే సాధ్యమని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధృవ కుమార్ రెడ్డి పులివెందుల మండల అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి లు అన్నారు. మంగళవారం పులివెందుల లో స్వర్గీయ ఇందిరమ్మ 107 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరమ్మ చరిత్ర మరచిపోలేనటువంటి నాయకురాలు అని కీర్తించారు. ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజాస్వామిక,లౌకిక పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి జాతీయ అధ్యక్షురాలిగా సేవలందించి పార్టీని పటిష్టం,విస్తృతం చేశారన్నారు.ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి 16 సం వత్సరాలు ప్రధానిగా సేవలందించా రు అన్నారు. ఇందిరమ్మ గొప్ప పరిపాలనా దక్షురాలు,గరీభీ హఠావో,20 సూత్రాల కార్యక్రమం అమలు,బ్యాంకు ల జాతీయీకరణ,రాజభరణాల రద్దు,హరిత విప్లవం,పేదలకు భూముల పంపిణీ, డ్వాక్రా పథకం అమలు,యస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయడం జరిగిందన్నారు.బంగ్లాదేశ్ విముక్తి సందర్భంగా బీజేపీ అగ్ర నాయకులు వాజ్ పాయ్ ఇందిరమ్మ ను దుర్గామాత గా అభివర్ణించా రు అన్నారు .దేశ సమైక్యత,సమగ్రత, సార్వభౌమ త్వం కోసం ఆత్మ బలిదానం చేసిన అమరజీవి ఇందిరమ్మ అని వారన్నారు.ఇందిరమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వా లు ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ బాట లాంటి అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమా లు చేపట్టాయన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారం లో వున్న బిజెపి, రాష్ట్రంలో వైకాపా,టిడిపి కూటమి ప్రభుత్వాలు ఇందిరమ్మ బాట నుండి పక్కకు తొలగి ప్రజా కంటక పాలన చేస్తున్నాయ్ అన్నారు.మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే, ఇంటింటా సౌభాగ్యం వెల్లివిరి యాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని వారన్నా రు.అటు కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికా రంలోకి రావాలని,అందుకు ప్రతిఒక్కరూ అంకిత భావంతో కృషి చేయాలని వారు సూచించారు.ఈ కార్యక్ర మంలో లింగాల నాయకులు శంకర్ రెడ్డి, చక్రాయ పేట నాయకులు రామాంజనేయరెడ్డి, తొండూరు నాయకులు వినోద్ కుమార్ రెడ్డి, సింహాద్రిపురం నాయకులు అమర్నాథ్ రెడ్డి,శంకర్ రెడ్డి, అమర్రెడ్డి, పులివెందుల నాయకులు జయచంద్రారెడ్డి, వినయ్, సాయి తధితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాల కార్మికులు గా మారిన వేళ..

**నాడు పాఠశాలలో ట్యాబ్ లు పట్టిన విద్యార్థులు ....నేడు పా గోళం పట్టిన అదే విద్యార్థులు**

ప్రజాభూమి, వేముల

విద్యార్థులు బాల కార్మికులుగా మారిన వేళ అది.. పాఠాలు నేర్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులకు పనులు చెబుతున్నారు. విద్యార్థులు చదువుమని చెబితే పనులు చేయాల్సి వస్తోంది. ఒకవైపు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కానీ ఆచరణలో మాత్రం అది సాధ్యం కాలేదని విద్యార్థులు రుజువు చేస్తున్నారు మండలం లోని స్థానిక వేముల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చోటు చేసుకున్న ఈ ఉదంతం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.గత ప్రభుత్వం లో విద్యార్థుల చదువుకోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టీ అటు నాడు.. నేడు పనులు చేపట్టి విద్యార్థులకు మంచి చదువుకోసం వారి చేత ట్యాబ్ లు పట్టించారు...కానీ నేడు అదే విద్యార్థుల చేత ఉపాధ్యాయులు పార గోళం పట్టించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అటు కడప పులివెందుల ప్రధాన రహదారి పక్కన ఉంటుంది,అలాగే పాఠశాల మీదుగా ఎంపిడిఓ కార్యాలయం,తహశీల్దార్ కార్యాలయానికి, అగ్రికల్చర్, సచివాలయం,శ్రీ శక్తి భవనం,ఉపాధి కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి వేల సంఖ్యలో ప్రజలు వస్తూ పోతూ ఉంటారు కనీసం ఎవరైనా పిల్లల తల్లిదండ్రులు చూసి బాధపడతారని ఆలోచించకుండా ఇలా చేయడం ఏంటి అని ,అదే ఉపాధ్యాయుల పిల్లలు అయితే వారితో పనులు చెపిస్తారా,విద్యార్థులకు మంచి చదువులు చెప్పి వారిని ప్రయోజకులుగా తీర్చిది ద్దాల్సిన ఉపాధ్యాయులు వారి చేత వెట్టి చాకిరి పనులు చేపించడం ఎంత వరకు సమంజసం పార గోళం తో పనులు చేస్తూ మన్ను చెత్త ఎత్తడం లో పిల్లలకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు.ప్రభుత్వాలు ఓ పక్క కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని చెబుతున్నప్పటికీ ఇక్కడున్న అధికారుల నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.దీనిపై మండల విద్యాశాఖ అధికారులు,జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.





## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన కొమెర హరినాథ్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీ మిట్టమల్లేశ్వర దేవ స్థానంలో మంగళవారం మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు రియల్ ఎస్టేట్ వ్యాపారి కొమెర హరినాథ్ భిక్ష ఏర్పాటు చేశారు.అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో ప్రతి రోజు మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా కడప రోడ్డు లోని హనుమాన్ నగర్ లో నివాసం వుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి కొమెర హరినాథ్ ఆయన సతీమణి లక్ష్మి దేవి లు అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి స్వయంగా వారు స్వాములకు వడ్డించారు.భిక్ష ఏర్పాటు చేసిన హరినాథ్ దంపతులను అయ్యప్ప భక్తమండలి ఆధ్వర్యంలో వేద పండితులు రుద్ర స్వామి,గురుస్వామి సుబ్బారెడ్డి లు ఆశీర్వదించి , దుశ్శాలువాలతో, పూలహారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరినాథ్ కుటుంబ సభ్యులు కొమెర వెంకట కుళ్ళాయప్ప, శిరీష,వెంకట్ లక్ష్మి, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం మన బాధ్యత

**నేడు ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం ఎంపీడీవో ముకుంద రెడ్డి**



ప్రజాభూమి, పులివెందుల

మన చుట్టుపక్కల వ్యర్థ చెత్త, ప్లాస్టిక్, మురుగు, పదార్థాలను తొలగిస్తూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్న వారిని మనం అందరం గౌరవించాల్సిన అవసరం ఎంతో ఉందని ఎంపీడీవో ముకుందా రెడ్డి పేర్కొన్నారు. అనంతరం మండల పరిధిలోని నల్లబల్లె గ్రామ సచివాలయములో ప్రభుత్వ ఆదేశాలమేరకు గ్రీన్ అంబాసిడర్లు రామసుబ్బమ్మ, సుబ్బారాయుడును మంగళవారం ఆయన సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ ముకుంద రెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు పని చేయడం వల్లనే పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని, మనందరం కొంతమేర ఆరోగ్యంగా ఉన్నామని, వారిని అందరూ గౌరవించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిబాబా 99 వ జయంతిని పురస్కరించుకొని అనాథలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పాత సంత మార్కెట్ సాయిబాబా మందిరంలో శ్రీభగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం 99మంది అనాథలకు సత్యసాయి సేవా సమితి మహిళా మండలి సభ్యులు అనాథ వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్య సాయి బాబా జయంతి వేడుకల సందర్భంగా ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నామని అందులో భాగంగా అనాధలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు అనంతరం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# దివంగత ఇందిరా గాంధీకి ఎన్ఎస్‌యూఐ ఘన నివాళి

### - సోమలదొడ్డి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఇందిరమ్మ జయంతి




ప్రజాభూమి, అనంతపురము

భారత దేశ మాజీ ప్రధాని, భారతరత్న పురస్కార గ్రహీత ఇందిరా గాంధీకి ఎన్ ఎస్ యూ ఐ ఘన నివాళి అర్పించింది. ఇందిరాగాంధీ 107వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం అనంత పురం రూరల్ మండలం, సోమల దొడ్డి గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే సాయి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్ర మంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, ఆల్ఫా న్యూమరిక్ పుస్తకాలు డిక్షనరీ , స్టేషనరీని విద్యార్థినివిద్యార్థులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా సాకే సాయికుమార్ మాట్లాడుతూ, భారత ప్రధానిగా ఇందిరాగాంధీ చేసిన సేవలను కొనియాడుతూ విద్యార్థులకు వివరించారు. దివంగత దేశాధినేతలు దేశానికి చేసిన సేవలను భావితరాలు గుర్తుంచుకొని, రాబోవు రోజుల్లో నాయకులుగా ఎదిగి దేశానికి సేవ చేయాలని, భారతదేశంలో అభివృద్ధి పథంలో నడిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యమంలో ప్రధానోపాధ్యాయులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు బండారు శివ, మురళి, మంజునాథ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి నుండి బిజెపిని బలోపేతం చేద్దాం

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని బూత్ స్థాయి నుండి భారతీయ జనతా పార్టీని బలోపేతం చేద్దామని బిజెపి నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన లేపాక్షి లోని ఆర్ జె హెచ్ ఫంక్షన్ హాల్ లో మండల బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి అధ్యక్షతన మండల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, అమర్ దేవేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామస్థాయి నుండి భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా బూత్ స్థాయి కమిటీలను వేసేందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. బూత్ కమిటీలను 100% ఏర్పాటు చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా బూత్ స్థాయి కమిటీల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు చోటు కల్పించాలన్నారు. అందున మహిళలు తప్పనిసరిగా బూత్ కమిటీ సభ్యులుగా నియమించాలని సూచించారు. అదే విధంగా ప్రతి గ్రామంలోనూ ఇంటింటా అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట శివప్ప, నరసింహమూర్తి ,నాగభూషణ, గోపాల్, నాగేష్ ,బాబు ప్రసాదు, గంగప్ప, నీరు గంటి ఆంజనేయులు, దత్తు రెడ్డి ,బద్రి లతోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేపాక్షిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజా భూమి, లేపాక్షి:



మండల కేంద్రమైన లేపాక్షిలో టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో వారు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని అధిక సంఖ్యలో చేయించారు. ఈ సందర్భంగా కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రశాంతత నెలకొందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయన్నారు. మండలంలో పలు రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు విశ్వసనీయత కలిగి ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురితో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్, మంజునాథ్, తదితరులు ఉన్నారు.

# పులమతి పాఠశాల ఉపాధ్యాయురాలికి డాక్టరేట్

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యా యులుగా పనిచే స్తున్న శోభా రాణి కి వృక్ష శాస్త్ర విభాగంలో డాక్టరేట్ లభించింది. తిరుపతి పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ సుజాతమ్మ, అనంతపురం ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్ రాజు పర్యవేక్షణలో శోభారాణి పీహెచ్డీ చేసింది. వృక్ష శాస్త్ర విభాగంలో "టాక్సానమిక్ ఇన్వెస్టిగేషన్స్ ఆన్ ఫ్రెష్ వాటర్ ఆల్గే ఇన్ కర్నూల్ డిస్ట్రిక్ట్"అనే అంశంపై పరిశోధన చేసింది. శోభారాణి చేసిన పరిశోధనకు పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ లభించిందని ప్రొఫెసర్ సుజాతమ్మ తెలిపారు. అదేవిధంగా పరిశోధనలో భాగంగా ఉపాధ్యాయురాలు శోభారాణి రాసిన ఐదు పరిశోధక వ్యాసాలు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో కూడా ప్రచురించడం జరిగిందని ఆమె తెలిపారు.

# శ్రీజగదీశ్వరాలయంలో వీనుల విందుగా భక్తి పాటలహరి

ప్రజాభూమి, అనంతపురము



నగరంలోని శ్రీ జగదీశ్వరాల యంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని హైదరాబాద్ వాస్తవ్యులు, ఇంగ్లీష్ బుక్ రికార్డ్ సాధించిన, 22 అవార్డుల గ్రహీత దీక్షిత సుబ్రమణ్యం ఈనెల విందుగా నిర్వహించిన భక్తి పాటలహరి కార్యక్రమం భక్తజనులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. కార్తీకమాసం సందర్భంగా మంగళవారం శివాలయం నందు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషకరమని భక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాయిద్య సహకారం రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయ్ నాగేశ్వరరావు, కీబోర్డు సహకారం రమణ అందించగా , చిన్మయ కమిటీ ఇంచార్జ్ శ్రీ ఆత్మ విధానంద స్వామి, కమిటీ సభ్యులు బి.మురళీమోహన్ రెడ్డి, పూలశెట్టి చలపతి, ఆలయ అర్చకులు గణేష్ స్వామి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తపోవనం సోమనాథ్ నగర్ భక్తులందరూ పాల్గొని పాటల లహరి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అనంతపురం జిల్లాను ఓడిఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలి

### నేటి నుంచి డిసెంబర్ 10 వరకు జిల్లా వ్యాప్తంగా "మన మరుగుదొడ్డి- మన గౌరవం" నినాదంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

జిల్లాను ఓడిఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వీ. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణ నీటిపారుదల శాఖ, పంచాయతి శాఖల ఆధ్వర్యంలో... "ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం" కార్యక్రమం సందర్భంగా జిల్లా నీరు, పారిశుద్ధ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యం, పరిశుభ్రత అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఇందులో భాగంగా నేటి (19/11/2024) నుండి డిసెంబర్ 10 వరకు.."మన మరుగుదొడ్డి- మన గౌరవం నినాదంతో... "మరుగుదొడ్డి వాడుదాం ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం" అని జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ, పంచాయతీ వారీగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మరుగుదొడ్ల మరమ్మత్తుల కార్యాచరణను నిర్వహించడం, వ్యక్తిగత కమ్యూనిటీ మరుగుదొడ్లను సుందరీ కరించడం, అలాగే పారిశుద్ధ్య వీరులను గుర్తించి సన్మానించడం, తదితర కార్యక్రమాలను అమలు చేయాలని అధికారులకు సూచిం చారు. కేంద్ర,






రాష్ట్ర ప్రభుత్వాలు మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తూ నిధులు విడుదల చేయడంతో పాటు ప్రజలందరూ మరుగు దొడ్లను ఉపయోగించుకునేలా అందరినీ భాగస్వాములు చేయడమైనది. మరుగుదొడ్ల వాడకంలో నీటి లభ్యత ముఖ్యం. ప్రతి మరుగుదొడ్డికి నీటి సరఫరా ఉండేలా అధికారులు కృషి చేయాలి. వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వారందరికీ వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలి. జిల్లాలో ఇంకను వ్యక్తిగత లేదా సామూహిక మరుగుదొడ్లు వాడని వర్గాలు, ప్రాంతాలపై దృష్టి పెట్టి.. మరుగుదొడ్ల ప్రాముఖ్యతపై అవగాహన పెంచి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు ఉపయోగించేలా కృషి చేయాలన్నారు.మన మరుగుదొడ్డి-మన గౌరవం(హమారా శౌచాలయ్ - హమారా సన్మాన్) కార్యక్రమం ద్వారా గ్రామాల్లో బహిరంగ మల విసర్జన లేకుండా చేయాలని, విద్యార్థులకు ఈ అంశంపై అవగాహన కల్పిస్తే తద్వారా వారి తల్లిదండ్రులు కూడా మరుగుదొడ్ల వాడకం పై అవగాహన పెంచుకుంటారని, అలాగే ఐసిడిఎస్, వైద్యశాఖ, డిఆర్డిఏ, డ్వామా, డిఇఓ అధికారులు వారి పరిధిలో మరుగుదొడ్ల వాడకంపై విస్తృత అవగాహన కల్పించాలని, అలాగే అధికారులకు గ్రామ, మండల, జిల్లా స్థాయి కార్యాల యాలలోని మరుగు దొడ్ల రిపేరు చేసుకొని, నీటి సరఫరా ఉండేటట్లు చూసి, శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, మరుగు దొడ్లకు సంబంధించి మండల పరిధిలోని గుర్తించిన ప్రదేశాల నివేదికలు తయారు చేసుకోవాలని, జల్ జీవన్ మిషన్ కు సంబంధించి బడ్జెట్ కేటాయించడం వెంటనే పనులను ప్రారంభించాలని,అంగన్వాడి కేంద్రాలలో అనుమతి పొందిన పనులను త్వరితగతిన పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, డీపీఓ నాగరాజు, డియంహెచ్ఓ ఈ.బి.దేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డీఈవో ప్రసాద్ బాబు, డిఐపిఆర్ఓ గురు స్వామి శెట్టి, డిఆర్డిఏ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు బీజేపీ అండగా నిలుస్తుంది

### బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పి.వి ప్రతాపరెడ్డి

ప్రజాభూమి తాడిపత్రి:

బీజేపీని నమ్ముకొని, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ అండగా నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పి.వి ప్రతాపరెడ్డి తెలిపారు. పి.వి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో తన నివాసంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్ ఛార్జ్ ఎల్లన్న గారి రామాంజనేయులుని రజక వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించిన సందర్భంగా మంగళవారం రామాంజనేయులుకి పూలమాలలువేసి, శాలువా కప్పి, మెమోంటో అందజేసి బీజేపీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పి.వి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని నమ్ముకుని పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. అందుకు నిదర్శనమే తాడిపత్రి పట్టణానికి చెందిన రామాంజనేయులు యని కొనియాడారు. బీజేపీ కర్నూలు జిల్లా ఇన్ ఛార్జ్ జంగంరెడ్డి అంకాలురెడ్డి మాట్లాడుతూ బస్తి స్థాయి నుంచి క్రమశిక్షణతో వచ్చినటువంటి కార్యకర్త రామాంజనేయులుయని



పేర్కొన్నారు. రామాంజనేయులుకి ఇచ్చినటువంటి ఈ రజక వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాధ్యతను సద్వినియోగం చేసుకొని, పార్టీకి మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ఎల్లన్న గారి రామాంజనేయులు మరో రాజకీయ పార్టీ నుంచి వచ్చిన నాయకుడు కాదని, ఆయన విశ్వహిందూ పరిషత్ నుండి వచ్చి ఒక్కో మెట్టు ఎక్కుతూ, అంచెలంచెలుగా భారతీయ జనతా పార్టీలో ఎదిగారని, వారికి ఎన్డీయే కూటమి తరపున రజక వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం జరిగిందన్నారు. ఎల్లన్న గారి రామాంజనేయులు కృషికి భారతీయ జనతా పార్టీ ఇచ్చిన గౌరవమని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ ఏ పదవి ఇచ్చినా దానికి న్యాయం చేకూర్చాలని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, పార్టీకి కార్యకర్తలే ఊపిరియని, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శింగిరి లక్ష్మీనారాయణ, తాడిపత్రి రూరల్ అధ్యక్షులు రాంబాబు, సంచార జాతి జిల్లా అధ్యక్షులు వీరభద్రయ్య, మహిళా జిల్లా కార్యదర్శి వాణి, పట్టణం మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మాజీ లీగల్ సెల్ కన్వీనర్ శేషా రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, పట్టణ ఉపాధ్యక్షులు భీమ లింగేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, రూరల్ ప్రధాన కార్యదర్శి శేషానందరెడ్డి, రజక సెల్ పట్టణ అధ్యక్షుడు సుబ్బరాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి, ఓబీసీ మోర్చా కార్యదర్శి కడప రాధాకృష్ణ, జిల్లా ట్రేడింగ్ సెల్ కన్వీనర్ శేషఫణి, కార్యకర్తలు నాగ మునయ్య, ఓబిరెడ్డి పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు

### -ఆరుగురు గంజాయి విక్రేతల ముఠా అరెస్ట్

### -1.800 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ప్రాంతంలో గంజాయిని నిర్మూలించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు సీఐలు ఆంజనేయులు, జనార్ధన్ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం ఆరుగురు గంజాయి విక్రతల ముఠాను అరెస్టు చేసి వారి నుండి 1.800 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను సిఐలు వెల్లడించారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న ఆదేశాల మేరకు హిందూపురం డి.ఎస్.పి వీకే మహేష్ నేతృత్వంలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా లేపాక్షి మండలము, మల్లిరెడ్డిపల్లి గ్రామ శివార్లలో గల హెరిటేజ్ ఫుడ్స్ ముందు వైపున నిర్మానుష్య ప్రాంతంలో అక్రమంగా గంజాయి సరఫరా, విక్రయాలు సాగుతున్నట్లు అందిన పక్కా సమాచారంతోమరియు అమ్ముతున్నారు అని రాబడిన సమాచారం లేపాక్షి ఎస్సై నరేంద్ర తో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా



గంజాయి విక్రయాలు సాగిస్తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి నుండి 1.80 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడ్డ ముఠా సభ్యుల్లో సయ్యద్ బర్కత్ అలీ(30), వంశీ క్రిష్ణ (20), ఉదయ్ కిరణ్ (22), సయ్యద్ అమీర్ (51), పూరింటి తిమ్మప్ప (45), సైపుల్లాఖాన్ (21)లు ఉన్నారని, వీరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కాగా గంజాయి విక్రేతలను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన డి.ఎస్.పి వీకే మహేష్, సిఐలు ఆంజనేయులు, జనార్ధన్, ఎస్సైలు నరేంద్ర, శ్రీధర్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీపతి, గంగాధర్, వెంకటరాముడు, పోలీసులు చంద్రమోహన్, నరసింహమూర్తి ,వెంకటేశ్వర్లు, రంగా, మహేష్ తదితరులను ఎస్పీ అభినందించారు.

# వేలం పాటను రద్దు చేయండి

### -పార్కింగ్ స్థలంలో ఉన్న తోపుడు బండ్లను తొలగించాలి

### -కమిషనర్ ను కోరిన కూరగాయల వ్యాపారులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



హిందూపురం పట్టణంలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన నూతన మార్కెట్ ఆవరణంలో ఉన్న పార్కింగ్ స్థలానికి వేస్తున్న బహిరంగ వేలంను రద్దు చేయాలని కూరగాయల వ్యాపారులు కమిషనర్ ను కోరారు. మంగళవారం కూరగాయల వ్యాపారులు ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించి సమస్యలను వివరించారు. దీంతో పాటు సామాజిక మాధ్యమాల్లో వారికి జరుగుతున్న నష్టం గురించి వివరిస్తూ పోస్టు చేశారు. మార్కెట్ నిర్మాణం జరిగినప్పటి నుంచి ద్విచక్ర వాహనాలను నిలపడానికి పురపాలక సంఘం బహిరంగ వేలం వేస్తున్నారని, బహిరంగ వేలంలో అధిక పాటకు పాడిన గుత్తేదారు ద్విచక్ర వాహనాల పార్కింగ్ స్థలంలో తోపుడు బండ్ల వారికి అద్దెకు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో లక్షలాది రూపాయలు గుడ్ విల్ చెల్లించి అద్దెకు తీసుకుని, వేలాది రూపా యలు అద్దె చెల్లిస్తున్నామని, మార్కెట్ బయట పార్కింగ్ స్థలంలో తోపుడు బండ్ల పై కూరగాయలు విక్రయిస్తుండడంతో కొనుగోలుదారులు ఎవరూ మార్కెట్ లోపలికి రావడం లేదన్నారు. దీంతో కోనుగోలు చేసిన కూరగాయలు అమ్ముడు కాక పారేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గతంలో సమస్యను అప్పటి మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డికి వివరించడంతో మార్కెట్ బయట ఉన్న ప్రహరీ గోడను పగలగొట్టి, అందరూ మార్కెట్ లోపలికి వచ్చి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారని, ఈ విషయమై కౌన్సిల్ లో సైతం అమోదం తెలపడం జరిగిందన్నారు. అయితే ఇప్పటి వరకు ప్రహరీ తొలగించలేదన్నారు. దీంతో పాటు తాజాగా పార్కింగ్ స్థలంలో మరో సారి బహిరంగ వేలం వేస్తామని ప్రకటన చేశారన్నారు. ఇదే జరిగితే మార్కెట్ లోపల గదులను అద్దెకు తీసుకున్న కూరగాయల వ్యాపారులు అందరూ పూర్తిగా నష్ట పోతారన్నారు. కమిషనర్ ఈ విషయంపై మరో సారి ఆలోచన చేసి, కూరగాయల వ్యాపారులకు న్యాయం చేయాలని వారు కోరారు.

# అనారోగ్యంతో మహిళా సమాఖ్య నాయకురాలు శకుంతలమ్మ మృతి

ప్రజాభూమి, అనంతపురము



కమ్యూనిస్టు పార్టీ, జిల్లా మహి మహిళా సమాఖ్య నాయకురాలు శకుంతలమ్మ (66) అనారోగ్యంతో మరణించారు. నగరంలోని సంగమేష్ నగర్ లో ఉన్న స్వగృహంలో మంగళవారం మధ్యాహ్నం 2.40 గంటలకు తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని వారి చిన్న కుమారుడు రాజేష్ పార్టీ నాయకులకు తెలియజేశారు. శకుంతలమ్మ మృతి వార్త పార్టీ నాయకులను తీవ్ర దుఃఖానికి గురి చేసింది. శకుంతలమ్మ లేరు అన్న వార్త దిగ్భ్రాంతికరమని, ఈ విషయాన్ని జీర్ణించుకోలేకపోతు న్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొ న్నారు. ఇటీవల వాళ్ళ పెద్ద బ్బాయి చనిపోయారని , ఇప్పుడు శకుంతలమ్మ మృతి బాధాకరమని సానుభూతి తెలిపారు. శకుంతలమ్మ భౌతికంగా దూరం కావడం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఆమె పార్థివదేహాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించడానికి కుటుంబ సభ్యులు నిర్ణయం తీసుకున్నామని ఆమె చిన్న కుమారుడు రాజేష్ తెలిపారని, ఇది గొప్ప త్యాగమని అభి వర్ణించారు. శకుంతలమ్మ బతికున్నంత కాలం సమాజం కోసం, మరణించిన తర్వాత వైద్య విద్యార్థులకు ఉపయోగపడేలా విధంగా సమాజానికి ఒక దిక్సూచి లాగా వారు తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని కొనియాడారు. పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించే కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలియ జేస్తామని జాఫర్ పేర్కొన్నారు. సిపిఐనాయకులు, అనుబంధ సంఘాల నాయకులు శకుంతల అమ్మ మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677